ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 02, అక్టోబర్ 2025 | 16 పేజీలు



# శాంతించిన గోదావరమ్మ



2వ పేజీలో...

నేడు మొదటి ప్రమాద హెచ్చరిక సైతం ఉపసంహరణ

మరలా పెరిగే అవకాశం

అనునిత్యం అధికార యంత్రాంగం అప్రమత్తం

భారీగా నష్టపోయిన రైతాంగం

పంట సాగు పట్ల సరైన సమాచారం అందించడంలో అధికారులు విఫలం

# చెడుపై మంచి సాధించిన..
# విజయానికి ప్రతీక



నేడు దసరా పర్వదినం

శక్తి ఆరాధనకు అధిక ప్రాధాన్యత

పాండవులు జమ్మి చెట్టుపై పెట్టిన ఆయుధాలు తిరిగి తీసిన రోజు

షమీ పూజకు ప్రాధాన్యత

మహిషాసుర రాక్షసుడి సంహారం

షమీ పూజతో శని దోష నివారణ, అపరాజితాదేవి అనుగ్రహం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ, దేవీ నవరాత్రులు, ఆ తర్వాత దసరా పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తెలంగాణ ప్రజలు వీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు,

2 లో..

## అథ్లెటిక్స్ లో ప్రతిభ కనబరిచిన హోంగార్డు కుమార్తెను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

మంగళగిరిలో జరిగిన 36 వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ నేషనల్ అథెటిక్స్‌లో 800 మీటర్స్ పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 3 వ స్థానం సాధించిన ఎస్.కె అఫ్రీన్ 9లో




# జెడ్పీ కోసం గట్టి పోటీ..

జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం జనరల్

ఆశావహుల్లో కొత్త ఆశలు

గెలుపే లక్ష్యంగా పార్టీల కసరత్తు

స్థానికంలోనూ.. అధికార పార్టీకే పట్టమా?

పొత్తులో పోటీ చేయనున్న సిపిఐ

బిఆర్ఎస్ నుంచి మరలా మాజీలకే అవకాశమా...

2 లో..

కొత్తగూడెం, ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం ఈసారి జనరల్ అయింది దీంతో ఆశావహుల్లో కొంగొత్త ఆశలు నెలకొన్నాయి ఎన్ని రోజులు రిజర్వేషన్ ఖరారు కాకపోవడంతో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసిన వారు రిజర్వేషన్ ఖరారు అయిన తర్వాత ఏకంగా జిల్లా పరిషత్ చైర్మన్ కుర్చీ కోసమే పాకులాడుతున్నట్లు అవగతం అవుతోంది ఒకవేళ రిజర్వేషన్ లో భాగంగా ఏదైనా కేటగిరికి చైర్మన్ పదవి వచ్చి ఉంటే చాలావరకు పోటీ ఉండేది కాకపోవచ్చు కానీ ఈసారి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి జనరల్ కావడంతో అన్ని వర్గాల వారు కుర్చీ









# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి..)

స్నేహితులతో ఆనందోత్సవాలతో దసరా పర్వదినాన్ని జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. కొత్త దుస్తులను కొనుగోలు చేసుకున్నారు. నేడు సాయంత్రం సెమీ పూజ కూడా నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ ఈ పూజలో పాల్గొంటారు. ఈ మేరకు షమీ పూజ నిర్వహణ గాను ఆలయాలలో, పలు ప్రాంతాలలో ఏర్పాట్లు చేశారు. హిందువుల ముఖ్యమైన పండుగ దసరా. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలిపి దసరా అంటారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని కూడా అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కాబట్టి ఆ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతి దేవిని తర్వాత మూడు రోజులు లక్ష్మీ ్మదేవిని ఆ తర్వాత మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. రాముడు రావణుని పై గెలిచిన సందర్భం తోపాటు పాండవులు వనవాసం వెళ్తూ జమ్మిచెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ క్రమంలోనే రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడము ఆనవాయితీగా వస్తుంది. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదవరోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకుంటారు. అదే విజయదశమిగా పేర్కొన్నారు. దేవి పూజ ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారు. హిందూ పురాణాల ప్రకారము ఆశ్వయుజ మాసం శుక్లపక్షం దశమి రోజున శ్రీరాముడు లంకాధిపతి అయిన రావణుని పై విజయం సాధించాడని ప్రశస్తి. రాక్షసహారానికి ప్రతీక దసరా. విజయదశమి పర్వదినం గురించి తెలియజేసే ఎన్నో పురాణ గాథలు ఉన్నాయి. అందులో మహిషాసుర వద ప్రాధాన్యమైనది. పూర్వ ము మహిషాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. ఈ రాక్షసుడు బ్రహ్మదేవుడు గురించి సంవత్సరాల తరబడి కఠోరమైన తపస్సు చేశాడు. ఏ పురుషుడి చేతిలో తన ప్రాణం పోవద్దని వరం ఇవ్వాలని కోరుకుంటాడు. సదరు వరం గర్వంతో దేవతలను మనుషులను మహిషాసురుడు హింసించడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో దేవతలంతా బ్రహ్మ విష్ణు మహేశ్వరులను మహిషాసురుడి చర నుంచి రక్షించాలని వేడుకుంటారు. వరమిచ్చిన బ్రహ్మదేవుడే విరుగుడు కూడా చెప్తాడు. దుర్మార్గంగా వ్యవహరిస్తున్న మహిషాసురుడిని చంపే శక్తిని సృష్టిద్దామని నిర్ణయిస్తారు. దేవతలందరికీ శక్తిని ఒక దగ్గరకు చేర్చి స్త్రీ రూపంలో మహిషాసుర మర్దిని సృష్టిస్తారు. అమ్మవారు తొమ్మిది రోజులు మహిషాసురుడితో యుద్ధం చేసి తరుణ్ణి కాపాడుతుంది. నాటినుండి మహిషాసురుడిని సంహరించిన రోజును దసరా పర్వదినంగా జరుపుకుంటారు. అందుకే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా విజయదశమి ప్రఖ్యాతిగాంచింది. అంతేకాకుండా విజయదశమి రోజు లంకాధిపతి అయిన రావణుడిని శ్రీరాముడు జయించాడనే మరో కథ కూడా ఉంది. వీరిద్దరికీ యుద్ధం జరిగినప్పుడు విభీషణుడి ఆదేశం మేరకు శ్రీరాముడు రావణుడి నాభిలో బాణం వేయగా స్పృహ తప్పి పడిపోయాడు. ఈ క్రమంలో అతని నాభి నుంచి అమృతం వెలుబడుతుంది. ఆ తర్వాత శరత్ పూర్ణమి రోజున లంకాపతి రావణుడు శ్రీరాముని పేరు తలుచుకుంటూ ప్రాణాలు వదులుతాడు. అందుకే రాముడు రావణుడిపై విజయం సాధించిన రోజును దసరాగా జరుపుకుంటారు. పురాణాల్లో మరెన్నో కథలు చోటు చేసుకున్నాయి. శమీ వృక్షం అంటే జమ్మి చెట్టు. పాండవులు శమీ వృక్షం రూపంలో అపరాజిత దేవి ఆశీస్సులు పొంది కౌరవులపై విజయం సాధించారు. శ్రీరాముడు విజయదశమి రోజున అపరాజిత దేవుని పూజించి రావణుని సంహరించి విజయం పొందాడు. శ్రీరాముడు శక్తిని మేల్కొల్పిన సమయము ఆశ్వయుజ శుక్ల పాడ్యమి. నాటినుండి పదో రోజు శ్రీరాముడు సంపూర్ణ విజయాన్ని పొంది పుష్పకమెక్కి అయోధ్యకు బయలుదేరాడు. నవరాత్రి ఉత్సవాలను జరిపి విజయదశమి రోజు అందరూ షమీ పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. విజయదశమి రోజు సాయంత్రం నక్షత్ర దర్శన విజయ సమయాన శమీ వృక్షం వద్ద అపరాజితా దేవిని పూజించి శ్లోకం పట్టిస్తూ చెట్టు చుట్టూ ప్రదక్షి ణాలు చేస్తారు. శ్లోకం రాసిన చీటీలను చెట్టు కొమ్మలకు తగిలిస్తారు. ఈ విధంగా చేయడంతో అమ్మవారి కృప కలుగుతుందని శని దోష నివారణ జరుగుతుందని చెప్తుంటారు. షమీ పూజ అయిపోయిన తర్వాత ఇంటికి వచ్చే ముందు జమ్మి ఆకును తెచ్చుకుంటారు. చిన్నవాళ్లు పెద్దల చేతులలో జమ్మి ఆకును బంగారం అని చెప్పి పెట్టి వారి దీవెనలను అందుకుంటారు. బంగారం లక్ష్మీ ్మదేవికి ప్రతీక. షమీ పూజ సందర్భంగా అపరాజితా దేవి అనుగ్రహము పొందుతారు. శమీ వృక్షం పాపాన్ని శమింపచేసేది. శత్రువు లను నాశనం చేస్తుంది. అర్జునుని ధనువును కలిగి ఉండింది.. శ్రీరాముడికి ప్రియాన్ని కలిగించింది. యాత్రర్తులకు సౌఖ్యాన్నిస్తుంది. చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా కొనసాగేలా చేస్తుంది. అందుకే షమి పూజలో ప్రతి ఒక్కరూ పాల్గొంటారు. ఇక దసరా పండుగ రోజు కొత్త దుస్తులను ధరించి పిండి వంటలను చేసుకుంటారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఏ గ్రామం చూసిన జనాలతో సందడి నెలకొంది. ప్రధాన పండుగ కావడంతో ప్రతి ఒక్కరూ తమ స్వగ్రామాలకు చేరుకుని సంతోషంగా పండుగను జరుపుకోనున్నారు. గత నాలుగైదు రోజులుగా దుకాణాలన్నీ జనంతో నిండిపోయాయి. ఒకవైపు నిత్యవసర వస్తువుల కొనుగోలు మరోవైపు నూతన వస్త్రాల కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లన్నీ జనంతో రద్దీగా మారాయి. జీఎస్టీ స్లాబులు కేంద్ర ప్రభుత్వం తగ్గించడం కొంతమేరకు ప్రజలపై భారం తగ్గింది. దసరా సందర్భంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను కూడా నడుపుతున్నారు. ప్రయాణాలకు ఇబ్బంది కలగకుండా సౌకర్యంగా ఉండేలా బస్సులను ఏర్పాటు చేసి నడుపుతున్నారు. దీంతో దూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు సకాలంలో చేరుకున్నారు. దసరా సెలవుల్లో సంతోషంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గడిపారు. ఈనెల 4 న తిరిగి విద్యాసంస్థలు పున ప్రారంభం కానున్నాయి.

# జెడ్పీ కోసం గట్టి పోటీ..

(మొదటి పేజీ తరువాయి..)

కోసం పావులు కదుపుతున్నట్లు అవగతం అవుతోంది కచ్చితంగా తమ సామాజిక వర్గానికి జడ్పీ చైర్మన్ పదవి కట్టబెట్టాలంటూ ఇప్పటికే పలు వర్గాల వారు ఆయా పార్టీల అధిష్టానాలను కలిసి విన్నవించుకున్నట్లు పలువురు చర్చించు కుంటున్నారు కచ్చితంగా తాము గెలిచి చూపిస్తా మంటూ తమ అనుచరులతో బడ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డట్లు తెలుస్తోంది.

### జెడ్పీ కోసం గట్టి పోటీ..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ పదవి ఈసారి జనరల్ కు కేటాయించడంతో జడ్పీ కోసం గట్టి పోటీ ఏర్పడే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు అన్ని సామాజిక వర్గాలకు ఈసారి జడ్పీ చైర్మన్ కోసం పోటీపడే అవకాశం ఉండడంతో చాలావరకు అన్ని పార్టీల్లో ఎవరిని నిలబెట్టాలో తెలియక సతమతమవుతున్నట్లు తెలుస్తోంది ఈ నెలలోనే నామినేషన్ల విత్డ్రాలు పోలింగ్ ప్రక్రియ కూడా ప్రారంభం కాదండడంతో ఆయా పార్టీల వారు గెలుపు గుర్రాలను వెతికే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. తీరా గెలిచిన తర్వాత జెడ్పీ చైర్మన్ స్థానం తమకే ఇవ్వాలని లొల్లి పెట్టె అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### ఆశావహుల్లో కొత్త ఆశలు...

ఎప్పుడో ఒకసారి ఇలాంటి అవకాశం రాదు ఎందుకంటే రిజర్వేషన్ లో భాగంగా ఈసారి జడ్పీ చైర్మన్ పదవి జనరల్ కావడంతో ఆశా వహుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఎస్ టి ఎస్ సి బిసి జనరల్ ఇలా అన్ని వర్గాల నుంచి జడ్పీ చైర్మన్ కోసం పోటీపడే అవకాశం ఉండనుందని దీంతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉండనున్నట్లు అవగతం అవుతు ంది అయితే పార్టీ కోసం పనిచేసి టికెట్ రాని వారు రెబల్ గా మారి పార్టీ ఓట్లను చీల్చే ప్రమాదం కూడా లేకపోలేదు దీంతో చాలావరకు జిల్లా పరిషత్ చైర్మన్ ఎవరు అవుతారో తేల్చి చెప్పలేకపోతున్నట్లు పలువురు చర్చించుకుం టున్నారు ఏదేమైనా ఈసారి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి జనరల్ కావడంతో ఆశావహులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

### అధికార పార్టీకి పట్టం కట్టేనా.?

ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్కు స్థానిక ఎన్నికల్లో ప్రజలు పట్టం కడతారా లేదా అని అనుమానాలు ఓవైపు రేకెత్తుతున్నాయి ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని 6 గ్యారెంటీ పథకాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చతికిల పడిందని అన్ని వర్గాల్లో కొంత అసహనం నెలకొందని ఈ పరిణామాల కారణంగా స్థానికంలో హస్తం పార్టీకి చుక్క ఎదురయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు అయితే సిపిఐ పార్టీ మాత్రం కాంగ్రెస్ పార్టీతో పొత్తుల భాగంగా 12 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది.

### టిఆర్ఎస్ పరిస్థితి ఏంటి?

జిల్లాతో పాటు కొత్తగూడెం నియోజకవర్గంలో ఉద్యమ పార్టీగా ఏర్పాటైన టిఆర్ఎస్ పరిస్థితి ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు కొత్త గూడెం జిల్లా కేంద్రంలో సరైన బాస్ లేకపో వడంతో కార్యకర్తల్లో తీవ్ర అసహనం నెలకొందని స్థానిక సంస్థలు ఎన్నికల్లో సరైన దిశా నిర్దేశంతో గెలుపు దిశగా అడుగులు వేయించి సీనియర్లు లేకపోవడంతో చోటా నాయకులు కార్యకర్తలు ఏం చేయాలో అర్థం కాక అయోమయంలో పడ్డ ట్టు తెలుస్తోంది ప్రస్తుత ప్రభుత్వ లోటుపాట్లను ఎత్తిచూపుతూ ప్రజల్లోకి వెళ్లి ఓటును అభ్యర్థించి ప్రజల మన్ననలతో గెలవనున్నారా లేదా మరలా ఓటమి చవిచూడ నున్నారా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ జనరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం జనరల్ అయింది దీంతో ఈసారి జెడ్పీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు గట్టి పోటీ ఏర్పడనున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో మొత్తం 22 జడ్పీ స్థానాలు ఉండగా అందులో అశ్వ రావుపేట, దమ్మపేట, పాల్వంచ, లక్ష్మీదేవి పల్లి, పినపాక, చంద్రుగొండ, అశ్వాపురం, అన్న పురెడ్డిపల్లి, బూర్గంపాడు, మణుగూరు స్థానాలు ఎస్టీలకు కేటాయించారు. చుంచుపల్లి జడ్పిటిసి ఎస్సీ కేటగిరికి రావడం తో పాటు ఆళ్లపల్లి, దమ్మపేట, గుండాల, టేకులపల్లి ఇవి జనరల్ అయ్యాయి. ఇక మిగిలిన భద్రాచలం, జూలూ రుపాడు, సుజాతనగర్, ఇల్లందు, చర్ల, ముల కలపల్లి, కరకగూడెం స్థానాలు బీసీలకు రిజర్వ్ చేశారు. జడ్పిటిసిల రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల సందడి మరింత జోరందుకున్నట్లు తెలుస్తోంది.



# శాంతించిన గోదావరమ్మ

**-నేడు మొదటి ప్రమాద హెచ్చరిక సైతం ఉపసంహరణ**

**-మరలా పెరిగే అవకాశం**

**-అనునిత్యం అధికార యంత్రాంగం అప్రమత్తం**

**-భారీగా నష్టపోయిన రైతాంగం**

**-పంట సాగు పట్ల సరైన సమాచారం అందించడంలో అధికారులు విఫలం**

**-పట్టించుకోని ప్రభుత్వం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి నది ఎట్టకేలకు శాంతించింది. ఉన్నట్టుండి ఒకేసారి ఉధృతంగా ప్రవహించిన నది మూడవ ప్రమాద హెచ్చరిక దిశగా పయనించి తగ్గుముఖం పట్టింది. బుధవారం ఉదయం 4 గంటలకు రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిలో 48.80 అడుగులకు చేరుకుని ప్రవహించగా ఉదయం 11 గంటలకు 47 అడుగులకు చేరుకుంది. దీంతో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. 12 గంటలకు 46.60 అడుగులు, మధ్యాహ్నం 1 గంటకు 46.30 అడుగులు, 2 గంటలకు 46.10 అడుగులు, 4 గంటలకు 45.50 అడుగులు, సాయంత్రం 5 గంటలకు 45.10 అడుగులు, 6 గంటలకు 44.80 అడుగులు, 7 గంటలకు 44.60 అడుగులు, 8 గంటలకు 44.40 అడుగులు చేరుకుంది. కాగా నేడు క్రమంగా తగ్గుముఖం పట్టనుండగా మొదటి ప్రమాద హెచ్చరికను సైతం ఉపసంహరించనున్నారు. వచ్చే ఆదివారం వరకు గోదావరి ముప్పు లేనుండగా, సోమవారం నుంచి మరలా క్రమంగా పెరిగే అవకాశం ఉన్నట్లు సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి ఉధృతంగా ప్రవహించిన క్రమంలో అధికార యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా ఉండి సేవలందించారు. రాత్రికి రాత్రి గోదావరి నదీ అనూహ్యంగా పెరగగా కరకట్ట వెంబడి ఉన్న స్లూయిస్ ద్వారా విస్తా కాంప్లెక్స్ వద్దకు వరద నీరు చేరింది. దీంతో వెంటనే అప్రమత్తమైన తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేసి బహుబలి వాటర్ లిఫ్టింగ్ మోటార్‌ల ద్వారా వరద నీటిని మరలా గోదావరి నదిలోకి పంపించి స్లూయిస్‌ను మూసి పటిష్ట పరిచారు. దీంతో విస్తా కాంప్లెక్స్, చప్టా దిగువ ప్రాంత ప్రజలు అధికారులు ధన్యవాదాలు తెలియజేశారు. గోదావరి వెంబడి సైతం నిషేధ ఆజ్ఞలు విధించారు. బతుకమ్మ ఉత్సవాల దృష్ట్యా భక్తులు గోదావరి నదీలోకి దిగకుండా పోలీసులు గస్తీ కాసారు. అనునిత్యం గజ ఈతగాళ్ళను అప్రమత్తం చేస్తూ భక్తులు బతుకమ్మలను వదిలేందుకు నిర్ధిష్ట ప్రదేశాన్ని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తలెత్తకుండా సేవలందించిన పట్టణ సీఐ నాగరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

### -భారీగా నష్టపోయిన రైతాంగం

గోదావరి పరివాహక ప్రాంత సమీప రైతులు గతంలో మిర్చి పంట భారీగా నష్టపోయారు. అదేవిధంగా వివిధ పంట సాగు చేసిన రైతులు నష్టాన్ని చవిచూశారు. ఈ తరుణంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏ సమయంలో గోదావరి పెరుగుతుందో ..? ఏ రకమైన పంటలు వేయాలో ..? ఏ సమయాల్లో వేయాలో వంటి అంశాలపై అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమయ్యారని రైతాంగం ఆరోపిస్తున్నారు. నిర్ధిష్ఠ ప్రణాళికల వలన అప్రమత్తం చేయాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదని, దీంతో సమయాన్ని వృధా చేయకుండా సీజన్‌కు తగ్గట్టుగా వేసిన పంట గోదావరి వరద పాలు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే రైతాంగం గడ్డుకాల పరిస్థితులను ఎదుర్కొంటుందని, ఇటువంటి తరుణంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు మా పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు. కావున ప్రభుత్వాలు వరదల వలన నష్టపోయిన రైతులపై దయతలిచి ఆదుకోవాలని వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి

## విజయ దుందుభి మోగించి పార్టీ అధినేత కేసిఆర్ కు కానుకగా ఇవ్వాలి మండల బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పిలుపు



**కామేపల్లి,అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండలంలో కొత్తలింగాలలో బి ఆర్ ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం బుధవా రం నిర్వహించారు. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ మా జీ శాసన సభ్యురాలు,నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ బానోత్ హరిప్రియ పాల్గొని మాట్లాడుతూ కామేపల్లి మండ లంలో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థులను



ఎన్నుకోవడం తో పాటు వారిని గెలిపించే దిశగా అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు మండలంలో వివిధ గ్రా మ పంచాయతీల నుండి వచ్చిన ముఖ్య నాయకుల నుండి అభిప్రాయాలను తెలు సుకొని వారికి పలు సూచనలు,సలహాలు చేయడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్ని కలలో ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలను పార్టీ ఆధ్వర్యంలో గెలిపించి పార్టీ అధినే త కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని సమిష్టిగా సమావేశంలో తీర్మానం చేయ డం జరిగింది.ఈ సమావేశంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చ య్య,మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లెం పాటి శ్రీనివాసరావు,సామ మోహనరెడ్డి, మండల నాయకులు తీర్థాల చిదంబర రావు,బోడేపూడి వీర ప్రతాప్,కాట్రాల రాం బాబు,అజ్మీర రాజు,నునావత్ సూర్య, మూడ్ కృష్ణ ప్రసాద్,రాయల వెంకన్న, కొనకాంచి శంకర్ రావు,జాటోత్ జాయ్ లూసి, జర్పల భగవాన్,ఆదూరి ప్రసాద్, పాలెం మధు,చిప్పలపల్లి శ్రీనివాస్,బత్తు ల పుల్లయ్య,గుండ్ల రవిబాబు,దేవుండ్ల కృష్ణయ్య,మంద రాజు,పుచ్చకాయల ఉద య్, ముత్యం రామకృష్ణ, శెట్టి శ్రీనివాసరా వు,గుజ్జర్లపూడి సత్యనారాయణ,కె.రాం బాబు,బానోతు మంగు తదితరులు పాల్గొన్నారు.

## కొండచిలువ ప్రత్యక్షం..

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో బుధవారం రాత్రి ఓ కొండచిలువ కనిపించి స్థానికులను భయాందోళనకు గురిచేసింది. కాలనీలోకి ప్రవేశించిన కొండచిలువను చూసిన స్థానికులు భయంతో దానిని చంపారు. కాలనీలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వల్లే పాములు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు.

## ఎన్నికల కోడ్ అమలుపై ఫోకస్

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల కోడ్ అమలుపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. రాజకీయ పార్టీల నాయకులు సభలు,సమావేశాలు నిర్వహించాలన్న ర్యాలీలు చేపట్టాలన్న అనుమతి తప్ప ని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇక కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారం భోత్సవాలు జరగవు. ఇంతవరకు గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే పనులు మాత్రం కొనసాగించవచ్చు. ప్రారంభోత్సవాలు మాత్రం చేయకూ డదు. గోడలపై రాజకీయ పార్టీల నాయకులు వ్రాయించిన రాతలను చెడిపి వేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు ఉంచడం లేదు. కొత్త పనులు చేపట్టకుండా నిఘా ఉంచారు. ప్రభుత్వ పథకాలు మంజూరు గ్రౌండింగ్ చేయకుండా చూస్తున్నారు. స్టేజ్ 1, స్టేజ్ 2 అధికారులకు శిక్షణ ఇచ్చారు. బుధవారం పీవోలు, ఏపీఓ ల కు మండల స్థాయిలో శిక్షణ ఇచ్చారు. అధికారులు మాత్రం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు విషయంలో పూర్తిస్థాయి ఫోకస్ పెట్టారు.

# మహిషాసురమర్ధినిగా అలరించిన బండారు సాన్విజ

**తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బండారు నరసింహారావు, ప్రసన్నల పుత్రిక బండారు సాన్విజ మహిషాసురమర్థినిగా ఆలపించిన కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి విజయలక్ష్మి, హేమలత కొత్తూరు రాధిక, బండారు లక్ష్మి, జవ్వాది నీలిమ, లత, నంబూరి రమాదేవి, గుర్రం మాధవి, సింధు పాల్గొని ఆశీర్వదించారు.

## ఎంబిబిఎస్ సాధించిన జాస్మిన్

**పెనుబల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



మండల పరిధిలోని లంకపల్లికి చెందిన షేక్ జాస్మిన్ ఎంబిబిఎస్ సీటు సాధించింది. జాస్మిన్ తండ్రి పెనుబల్లిలో మీ సేవా నిర్వహిస్తుండగా జాస్మిన్‌ను ఉన్నత చదువులు చదివించడం కోసం కుటుంబం చేసిన కృషి ఫలించింది. జాస్మిన్ 4 నుండి 9 వరకు గౌతమ్ స్కూల్, 10 జిల్లా పరిషత్ కాకర్లపల్లి, ఇంటర్ ఎలైట్ మెడికల్ అకాడమిలో చదవగా మెడిసిన్‌లో తెలంగాణలో 4434 ర్యాంక్ రావడంతో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా జాస్మిన్‌ను పలువురు నాయకులు కుటుంబ సభ్యులు జాస్మిన్‌ను అభినందించారు.

## అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే



**తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్సూరు తండాలో దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద ఆమె పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, కటికి కిరణ్‌కుమార్, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల కేసు నమోదు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 01 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓసీలో ఆఫ్‌లోడింగ్ పనులు నిర్వహించుటకు ఇటీవల టెండరు పొందిన గౌరవ్ ఓబీ కంపెనీలో పనిచేసే ఓ మహిళపై ఆ కంపనీ మేనేజర్ కిషోర్ లైగింక వేధింపులకు పాల్పడ్డాడని మంగళవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు బుధవారం తెలిపారు.

## రైతులకు అందని బోనస్

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

యాసంగి సీజన్ కు సంబంధించి రైతులకు ఇంతవరకు బోనస్ ఇవ్వలేదని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో ఇక బోనస్ వచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి ఇంతవరకు ఇవ్వకపోవడంతో రైతుల ఎదురుచూస్తున్నారన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కారేపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



మాదారం కారేపల్లి రహదారి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయ్కాలె మృతి చెందిన ఘటన సింగరేణి మండలం రావోజీతండా వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పేరుపల్లికి చెందిన సిరికొండ కృష్ణ టీవీఎస్ మోపెడ్‌పై కారేపల్లి నుంచి పేరుపల్లికి వెళ్తున్నాడు. పేరుపల్లి నుండి కారేపల్లికి వస్తున్న కారు రావోజీతండా మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో టీవీఎస్‌పై ప్రయాణిస్తున్న సిరికొండ కృష్ణకు కాలు విరికి ఎముక విడిపోయి తీవ్రగాయ్కాలెనాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సాయిన్ని నవిత బాధితుడి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు సిరికొండ కృష్ణ మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్ధరాత్రి పిచ్చికుక్క స్వైర విహారం





**.అక్టోబర్ 1 ప్రభాతవార్త....ఎర్రుపాలెం:**

మండల పరిదిలోని బంజర గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి పిచ్చి కుక్క స్వైర విహారం చేసి అయిదుగురిని తీవ్రంగా కరిచి గాయపరిచింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో గజ్జి సామ్రాజ్యం తన ఇంట్లో వరండాలో నిద్రిసున్న సమయంలో అర్ధరాత్రి 11 నుండి 12 గంటల సమయంలో పిచ్చి కుక్క మీద పడి తీవ్రంగా కరుస్తుండటంతో షాక్ కి గురై తేరుకుని పెద్దగా అరవడంతో పక్క ఇంట్లో నిద్రిస్తున్న తల్లి సుంకర సావిత్రి లేచి రావడంతో ఆమెను కూడా కరిచింది. వెంటనే వేరే ఇంట్లో నిద్రిస్తున్న కందుకూరి ప్రసన్న అతని భార్య,కుమారుడిని కూడా తీవ్రంగా కరిచి పారిపోయిందన్నారు. గాయపడిన వారు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారని వారిలో సామ్రాజ్యం పరిస్థితి విషమంగా ఉందన్నారు. గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని అధికారులు స్పందించి కుక్కల బారి నుండి గ్రామస్తులను రక్షి ంచాలని, బాదితులకు తగిన సహాయం అందించాలని కోరుతున్నామన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల రీ యూనియన్ సిల్వర్ జూబ్లి సెలబ్రేషన్స్



**తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

తల్లాడలో గల శ్రీ విద్యానికేతన్ 2000–2001 గోల్డెన్ బ్యాచ్ పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక వెంకటగిరి క్రాస్ రోడ్డులో ఆర్‌బి గార్డెన్ నందు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితులను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు బొడ్డు కృష్ణయ్య ఆలపించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులకు అవకాశం కల్పించాలి



**బూర్గంపహాడ్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష ్యంగా జెండా చేత పట్టి మూడు రంగుల టవలు మెడలో వేసుకుని తిని తినక రాత్రి పగలు పని చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడంలో భాగస్వామ్యులైనందున కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నియోజకవర్గ మండలాలలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల పోటీలో అర్హత ఉన్న మైనార్టీ బిసి, ముస్లీం, ఒసి స్థానాలలో నిలబడాలనుకునే నాయకులు దరఖాస్తు ద్వారా తెలియజేయాలన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యతో, జిల్లాలో ఉన్న నియోకవర్గ ఎంఎల్ఎలతో మాట్లాడి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.




# ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో స్థానిక ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలని సిపిఎం నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు లేని లోటు దుమ్ముగూడెం మండలంలోని కనిపిస్తుందని గ్రామాలలో సమస్యలు పరిష్కారం కావడం లేదని స్పష్టం చేశారు, సిపిఎం పార్టీ అభ్యర్థులు గెలిచిన రోజు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు జరిగాయని మళ్లీ దుమ్ముగూడెం మండలంలో ప్రజలు ఆలోచించాలని కోరారు, సిపిఎం పార్టీ అభ్యర్థులు గెలిస్తే మిగిలిపోయిన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అంతర్గత రోడ్ల సమస్యలు పరిష్కారం కోసం మండల జిల్లా పరిషత్తుల్లో పోరాటాలు చేసి నిధులు సాధిస్తారని గుర్తు చేశారు ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ పైప్లైన్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా కృషి చేస్తారని ఇంకా అనేక మౌలిక సమస్యలు పరిష్కారం కోసం పోరాడే సిపిఎం అభ్యర్థులు గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు మాజీ డిసిసి చైర్మన్ యలమంచి రవికుమార్, పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, కొడాలి లోకేష్ బాబు,వాగే ఖాదర్ బాబు, కొమరం చంటి,సరియం కోటేశ్వరరావు, మర్మం సమ్మక్క,సోయం నాగమణి, కాకా కృష్ణ, మహమ్మద్ బేగ్, గుడ్ల సాయి రెడ్డి, గోవర్ధన్, కూరం వీరభద్రం, మహేందర్ నాథ్, వెంకట నరసయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.






# గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**- ఏపీవో డేవిడ్ రాజు**

భద్రాచలం ప్రభాతవార్త :



మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద చేపడుతున్న గిరిజన గ్రామాలలో సంబంధిత నోడల్ అధికారులు డి ఎం టి లు బిఎంటిలు పగడ్బందీగా కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సెక్రటరీ ఆఫ్ మోటా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ విబు నాయర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం న్యూఢిల్లీ మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో/టెలి కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాల వారీగా ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత గిరిజన ప్రాంతాల అభివృద్ధికై చేపట్టిన కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో ఆదిశేవా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో సాతి సహాయోగులను నియమించిన ప్రతి అంశాన్ని వెబ్సైట్లో పొందుపరచాలని అన్నారు. గ్రామంలోని సమస్యలతో పాటు ఇంటింటికి తిరిగి ఆ కుటుంబాల యొక్క సమస్యలను కూడా తెలుసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. తమరు సూచనలు ప్రకారము ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ పరిధిలోని 19 మండలాలలోని 130 గ్రామపంచాయతీలలో గ్రామ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి పోర్టల్ లో పొందుపరచడం పరచడం కొరకు, విలేజ్ నోడల్ ఆఫీసర్లు బిఎంటిలు మరియు సాతి సహాయోగులను నియమించడం జరిగిందని, వీరి ద్వారా ప్రతి గ్రామ పంచాయతీలో ఆది సేవ కేంద్రాలు ప్రారంభించామని, 130 పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలతో పాటు ఇంటింటికి తిరిగి సమాచారం సేకరించడం జరిగిందని, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, కార్తీక్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మీ అలంకారంలో అమ్మవారి దర్శనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో తొమ్మిదవ రోజు శ్రీ లక్ష్మీ ్ర అమ్మవారు నిజ రూప అలంకారం అనగా శ్రీ మహాలక్ష్మీ ్ర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ ్ర అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు ఇట్టి కుంకుమార్చన లో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ వారి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీ కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు , వెంకటాచార్యులు పాల్గొన్నారు. రేపటి రోజున సాయంతం జమ్మిచెట్టు వద్ద శనీపూజ, రామలీలా



# మరణించిన అడ్వకేట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబెర్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ రిప్రెజెంటేటివ్ అయినా విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మన మిత్రుడు, బార్ మెంబర్, కరోనాతో చనిపోయిన శ్రీనివాస్ ప్రసాద్ లాయర్ కుటుంబానికి ఆర్థిక స్తోమత బాలేనందున బార్ అసోసియేషన్ ఆర్థిక స్తోమత బాలేనందున దరఖాస్తు చేయగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ అయినటువంటి విష్ణువర్ధన్ రెడ్డి ఒక మంచి ఫైనాన్షియల్ సపోర్ట్ ఇచ్చే విధంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారితో మాట్లాడి, భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, వారి కార్యవర్గం చేతుల మీద బార్ కౌన్సిల్ ఇచ్చిన చెక్కుని వారి సతీమణి భరణి కవిత కూతురు మోహిత అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ దేవదానము, సెక్రటరీ, కార్యవర్గం, సీనియర్ అడ్వకేట్ లు నందూరి, విద్యాసాగర్, కొడాలి శ్రీమన్నారాయణ, నాగరాజు, శ్రీనివాస చారి, అంబేద్కర్, ప్రవీణ్ కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.



# రహదారిపై వీడిన వరద




**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

మండలం తూరు బాక వద్ద డైవర్షన్ రోడ్డుపై చేరిన వరద నీరు బుధవారం వీడింది. ఉదయం నుంచి క్రమంగా గోదావరి తగ్గుముఖం పడడంతో రహదారి రహదారిపై చేరిన వరద వెనక్కి మళ్ళింది. దింతో స్తంభించిన రాకపోకలు యధావిధిగా కొనసాగింది.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కన్నుమూత



**కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) బుధ వారం రాత్రి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. దామోదర్ రెడ్డి 5 సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించారు. ఈ నెల 4న తుంగతుర్తిలో ఆయన అంత్యక్రియలు నిర్వహించ నున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రజాక్

రుద్రంపూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:





వి కే ఒ సి పి లోని అమ్మవారి గుడిని ఐఎన్టియుసి నాయకులూ దర్శించుకున్నారు. రుద్రంపూర్ ఆటో యూనియన్ అలాగే, గౌతమ్ పూర్ 8 ఇంక్లైన్ కాలనీ, రామవరం సెవెన్ (7) నెం బజార్ నందు రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల పూజ కార్యక్రమాలకు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం లో అలాగే పూజా కార్యక్రమాలలో పాల్గొని, వారు మాట్లాడుతూ... అందరికీ ముందుగా ఈ విజయదశమి కార్మికులందరికి విజయాలు ఇవ్వాలని అమ్మవారిని కోరుకుంటూ అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కుల మతాలకు అతీతంగా జరుపు కునే ఈ పండగ మంచి వాతావరణంలో ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని, ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం చెడు పై మంచి ఎప్పటికీ విజయం సాధిస్తుందని ప్రతి ఒక్కరి నమ్మకం, అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాలనీవాసులు, భక్తులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సమావేశం

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :



రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతోనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో తాళ్లూరి రవి, తహసీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి ఎన్నికల నియమావళి గురించి వివరించారు. ఇందులో భాగంగా ఎక్కడా ఎలాంటి శంఖుస్థాపనలు, ప్రారంభోత్స వాలు, లబ్ధిదారులకు ఆర్థిక సహాయం వంటివి చేయకూడదని తెలిపారు. అదేవిధంగా ఎలాంటి ఎన్నికల ప్రచారం అయినా అధికారుల అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. రాతపూర్వకంగా అనుమతి లేకుండా ప్రైవేట్ బిల్డింగ్స్ లో కూడా ఎలాంటి ఫ్లెక్సీలు, సామాగ్రి పెట్టకూడదని అన్నారు. అనుమతి మేరకు ఎన్నికల ప్రచారం కూడా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమేనని, మైక్ లు వాడవచ్చని తెలిపారు. ప్రదర్శనలు, సమావేశాలకు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు.ప్రచార కరపత్రాల మీద ప్రచురణ కర్త పేరు, ప్రింటర్ అడ్రస్, కాపీల సంఖ్య వివరాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.అంతేగాక నామినేషన్ వేయడానికి లోపలికి ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుందని, పోలింగ్ స్టేషనుకు 200 మీటర్ల దూరంలో మాత్రమే పార్టీల హెల్ప్ బూత్ ఉండాలని వివరించారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ, యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా కబడ్డీ పోటీలు

**- సిఎండి కి కృతజ్ఞతలు తెలిపిన రజాక్**

రుద్రంపూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



కోల్ ఇండియా కబడ్డీ పోటీలను సింగరేణి కొత్తగూడెం ఏరియా లో నిర్వహించడానికి పర్మిషన్ ఇచ్చినటువంటి సింగరేణి సంస్థ సి.ఎన్.ఎండి శ్రీ ఎన్. బలరాం నాయక్ ఐ.ఆర్.ఎస్, డైరెక్టర్(పా)గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఆపరేషన్) సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజు, ఇతర జీ.ఎం, లకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కృతజ్ఞతలు తెలియజేసారు. కొత్తగూడెం ఏరియా ప్రారంభమైనప్పటినుండి ఇప్పటివరకు కూడా స్పోర్ట్స్ లో కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించలేదు కానీ ఇప్పుడు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలను నిర్వహించుటకు పర్మిషన్ ఇచ్చిన సింగరేణి యాజమాన్యానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మరియు క్రీడాకారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, కొత్తగూడెం ఏరియాలో ఉత్పత్తి ఉత్పాదకతలోనే కాకుండా స్పోర్ట్స్ లో కూడా సింగరేణి సంస్థను ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఎప్పటినుంచో ఉన్న కళ ఈ కలను నెరవేరేలా కోలిండియా కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియాకు రావడం వల్ల రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్(పాల లచ్చమ్మ) గ్రౌండ్ మహర్దశ పట్టే అవకాశం ఉంది, ముఖ్యంగా వాకింగ్ ట్రాక్, మరియు రన్నింగ్ ట్రాక్ అలాగే వెహికిల్స్ పార్కింగ్ చేయడానికి స్థలం కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, కొత్తగూడెం ఏరియా క్రీడాకారులకు శుభ పరిణామం అని క్రీడాకారులందరూ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో కోల్ ఇండియా కబడ్డీ పోటీలలో విజయం సాధించి,కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించే అవకాశం కొత్తగూడెం ఏరియాకు రావడం అదృష్టంగా భావిస్తూ సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నామన్నారు.

## రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

**- 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి**

**- కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి**

**- జీఎంలకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం**

కొత్తగూడెం సింగరేణి అక్టోబర్ 1 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. అలాగే గత రెండు నెలల కాలంలో సింగరేణి సంస్థ మనుగడకు, ఉజ్వల భవిష్యత్ కు దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు, విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతీ ఉద్యోగి ప్రతీ షిఫ్ట్ లో 8 గంటలు పనిచేయాలన్నారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మానవ వనరుల సమర్థ వినియోగం అత్యవసరం అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, హైదరాబాద్ నుంచి ఈడీ కోల్ మూమెంట్ బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొనగా, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలు హాజరయ్యారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఆటో డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

**- సిఐటియూ జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్**

**- నూతన కమిటీ ఎన్నిక**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:




ప్రతి ఆటో డ్రైవర్ కి 12000 జీవనభృతి కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆటో, ట్రాలీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సిఐటియు మహాసభ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు నిత్యం డ్రైవింగ్ చేస్తూ అదే జీవనాధారంగా కొనసాగుతున్న కుటుంబాలు సుమారు నాలుగు వేల ఆటో లు ఉన్నాయన్నారు, ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. స్థానిక ఆటో అడ్డాలలో వస్తున్న ఆటో డ్రైవర్ల సమస్యలపై ట్రాఫిక్ పోలీసు వారు విధిస్తున్న ఆంక్షలు అని సడలించాలని వారు కోరారు . కొత్తగూడెం పట్టణంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దశల వారి కార్యక్రమాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు రామకోటి సయ్యద్ నరసింహారావు శివ తదితరులు పాల్గొన్నారు.

**- నూతన కమిటీ ఎన్నిక**

కొత్తగూడెం పట్టణ ఆటో, ట్రాలీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నునావత్ రామకోటి , కార్యదర్శిగా సయ్యద్ నీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా రాంబాబు శివ గణేష్ నరసింహ పాషా ముజాహిద్ ప్రేమ్ కుమార్ రవి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే

కొత్తగూడెం సింగరేణి అక్టోబర్ 1 ప్రభాతవార్త: కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డేని ఘనంగా నిర్వహించారు. సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని అక్టోబర్ 1వ తారీఖున సింగరేణి ఆసుపత్రి లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , భద్రాచలం సహకారం తో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో కొత్తగూడెం ఎం వీ టీ సీ నుంచి 40 మంది వాలంటీర్లు ఈ శిబిరం లో పాల్గొని రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి తరుపు నుంచి వాలంటీర్లకు సర్టిఫికెట్లు, మెమెంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఉష, ఆ సి ఎం ఓ డాక్టర్ సునీల, శ్రీ అవినాష్ డిప్యూటీ పర్సనల్ మేనేజర్, నారాయణ రెడ్డి, స్వామి, డాక్టర్ విశ్వమేది, లలిత, హెల్త్ ఆఫీసర్, ఎంపీటీసి మేనేజర్ జీ . లక్ష్మణ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం...

పాల్వంచ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

స్థానిక డిఏవి స్కూల్లో ఆయాగా పనిచేస్తున్న నాగమణి, తన అబ్బాయి డైలీ కూలికి వెళ్తూ ఉంటాడు. మొన్న ఒకరు కొబ్బరికాయలు కొయ్యడానికి కూలికి తీసుకొని వెళ్లారు. కొబ్బరికాయలు కోస్తూ ఉండగా చాలా ఎత్తు నుంచి కింద రాళ్ల మీద పడ్డాడు నడుము లో డిస్క్ విరిగిపోయింది దానికి ఆపరేషన్ చేయించి వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ సాయం చేసారు. వారి దీన స్థితిని చూసి చలించి వారి పరిస్థితి చూసి బాధ అనిపించింది వెంటనే నా సొంతంగా, మిత్రులు అందరం కలిసి 31,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, చలవాది రాజ్యలక్ష్మి, బచ్చు మూర్తి, దోగివర్తి నగేష్, మణిసాయి , సాయిలిఖిత్, సాయి వర్షిత్ ,సాయి రుహన్, ప్రేమ్ కుమార్, సాయిశ్రిత, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.



## పదవి విరమణ సన్మానం...

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

స్థానిక కేసిఓఏ క్లబ్ లో సింగరేణి జీఎం పెర్స్ గెరాల్ట్ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీపదం కన్వీనర్ చింతల చెర్వు గిరిధర్ ఘనంగా సన్మానించారు. సంస్థకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సింగరేణి అధికారులతో పాటు జ్ఞానవినోదిని, నయోమి, నరేష్, షీబా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

ములకలపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలంతా సమన్వయంతో పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని గ్రామ స్థాయిలో ప్రజలను సమన్వయ పరుస్తూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గానికి తొమ్మిది మంది సభ్యులతో ఒక కమిటిని ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ గారు,మాజీ జెడ్పిటిసి జిల్లా నాయకులు బత్తుల అంజి గారు మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటీసీలు, గ్రామ అధ్యక్షులు, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు....

**- కొందరికి ఉత్సాహం.. మరికొందరికి నిరుత్సాహం**

**- ధీటైన అభ్యర్థుల ఎంపికకు రాజకీయ మంతనాలు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలతో పాటు, రిజర్వేషన్ల కేటాయింపు కూడా జరిగింది. జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డుల స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడంతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహవంతులు గెలుపోటములపై అంచనాలు వేసుకుంటున్నారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించుకొని చర్చలు కొనసాగిస్తున్నారు. ప్రధాన పార్టీల రాజకీయ నాయకులు సైతం దీటైన అభ్యర్థుల కోసం వేటలో పడ్డారు. కానీ ఎంతోకాలంగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశతో ఎదురుచూస్తున్న చాలామందికి రిజర్వేషన్లు తారు మారవడంతో నిరాశకు గురవుతున్నారు. ఈసారి ఎన్నికల సందర్భంగా బీసీ రిజర్వేషన్ల ఎన్నిక ప్రాతిపదిక రిజర్వేషన్ల కేటాయింపుపై నేతల అంచనాలను మార్చేసింది. జూలూరుపాడు మండల జడ్పీటీసీ స్థానం బీసీ జనరల్ కాగా, ఎంపీపీ స్థానం ఎస్టీ జనరల్ గా రిజర్వ్ అయింది. దీంతో జెడ్పిటిసి స్థానానికి అభ్యర్థిని ఎంపిక చేసేందుకు బీసీ అభ్యర్థి కోసం ప్రధాన రాజకీయ పార్టీలు సమాలోచనల్లో తలమునకలవుతున్నాయి. వీటితోపాటు మండలంలోని మొత్తం10 ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు పరిశీలిస్తే... గుండెపుడి, కాకర్ల, పడమటి నరసాపురం ఎంపీటీసీ స్థానాలు ఎస్టీ జనరల్, జూలూరుపాడు, వెంగన్నపాలెం ఎంపీటీసీ స్థానాలు ఎస్టీ మహిళ, బేతాళపాడు, మాచినేనిపేట, పాపకొల్లు ఎంపీటీసీ స్థానాలు జనరల్, కొమ్ముగూడెం, కొత్తూరు ఎంపీటీసీ స్థానాలు జనరల్ మహిళకు కేటాయింపు జరిగింది. ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు కూడా ఆశావాహులను నిరుత్సాహానికి గురిచేశాయి. ఈ స్థానాల్లో ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుగానే కొందరు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. కానీ రిజర్వేషన్లు కేటాయింపు అనుకూలంగా లేకపోవడంతో ఆలోచనలో పడ్డారు. మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతం కావడంతో పూర్తిగా గ్రామపంచాయతీలు అన్నీ ఎస్టీలకే రిజర్వేషన్ కేటాయింపు జరిగింది. అనంతారం, అన్నారుపాడు, గాంధీనగర్, గుండ్లరేవు, కొత్తూరు, మాచినేపేట, మాచినేనిపేట తండా, పాపకొల్లు, సాయిరాంతండా, సూరారం, వెంగన్నపాలెం, వినోబానగర్ గ్రామపంచాయతీల స్థానాలు ఎస్ టి జనరల్ కు రిజర్వ్ అయ్యాయి. బేతాళపాడు, బోజ్యాతండా, గురువాగు తండా, జూలూరుపాడు, కాకర్ల, కరివారిగూడెం, కొమ్ముగూడెం, నల్లబండబోడు, పడమట నర్సాపురం, శంబునిగూడెం గ్రామపంచాయతీలు ఎస్టి మహిళకు కేటాయింపు జరిగింది. గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో నిలిచేందుకు కొందరు మాజీ సర్పంచులు, కొత్త వ్యక్తులు సైతం సన్నాహాలు చేసుకుంటున్నారు. 24 గ్రామపంచాయతీల్లో ఉన్న మొత్తం మొత్తం 198 వార్డుల్లో సైతం సభ్యులుగా పోటీ చేసేందుకు ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డాయి. ప్రధాన రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసేందుకు ఔత్సాహికులు నాయకులతో చర్చలు ముమ్మురం చేశారు. అన్ని స్థానాల్లో ధీటైన అభ్యర్థుల ఎంపిక కోసం రాజకీయ మంతనాలు జోరుగా సాగుతున్నాయి. మరోవైపు ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అనే నిబంధన కూడా రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్న ఉత్సాహవంతులను నిరుత్సాహానికి గురిచేసింది.






## ప్రజలను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఈ దసరా పండుగకి కూడా బతుకమ్మ చీరలు లేనట్లేనా...**

**- రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు కూడా లెవా...?**

**- పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కనకేష్ పటేల్**

పాల్వంచ రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నది. అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వస్తే రాగానే హామీలన్నీ నెరవేరుస్తామని తీరా అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని 22 నెలలు గడిచిన ఇంతవరకు ఒక హామీ కూడా అమలు చేయట్లేదని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం దసరా పండుగకు బతుకమ్మ చీరలు, ముస్లిం సోదర, సోదరీమణుల కోసం రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు పంపిణీ చేసి పేద ప్రజల సంతోషంలో పాలుపంచుకున్నారని, కానీ 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రెండు దసరా పండుగలు, రెండు క్రిస్టమస్ పండుగలు, రెండు రంజాన్ పండుగలు వచ్చాయి కానీ ఏ పండుగకు కూడా పేద ప్రజల కోసం రేవంత్ సర్కారు ఏమి చేయడం లేదని దసరా పండుగకు బతుకమ్మ చీరలు, క్రిస్మస్ పండుగకు క్రిస్మస్ కిట్లు, రంజాన్ పండుగకు రంజాన్ తోఫాలు అందించడం ఆపేసి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, ఈ దసరా పండుగకు పాల్వంచ మున్సిపాలిటీకి 1026 డ్వాక్రా గ్రూపులకు గాను 10131, పాల్వంచ మండలానికి 853 డ్వాక్రా గ్రూపులకు గాను 8495 బతుకమ్మ చీరలు వచ్చి పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలో ఉన్నాయని, ఈ బతుకమ్మ చీరలను డ్వాక్రా గ్రూపు సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు మాత్రమే పంపించారని పాల్వంచ పట్టణ, మండలంలో ఉన్నటువంటి డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా లేనటువంటి పేద మహిళలకు ఎవరికి బతుకమ్మ చీరలు ప్రభుత్వం నుండి రాలేదని, వచ్చిన ఈ బతుకమ్మ చీరలను కూడా ఈరోజు వరకు ఎవరికీ పంపిణీ చేయకుండా పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలోనే ఉంచారని, గత సంవత్సరం దసరా పండుగకు కూడా ఇలాగే చేశారని, రేపు దసరా పండగ వస్తున్న ఈరోజు వరకు ఈ చీరలు పంపిణీ పోవడానికి కారణం ఏంటని దసరా పండుగ అయిపోయిన తర్వాత ఈ చీరలను ఏం చేస్తారో చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామని తక్షణమే పాల్వంచలో ఉన్నటువంటి బతుకమ్మ చీరలను మహిళలకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నామని, అలాగే డిసెంబర్ నెలలో రాబోయే క్రిస్మస్ పండుగకు క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ కిట్లు అందజేయాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు

**- ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని కోరారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి పనిలో విజయం సాధిస్తూ ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు.

# షెడ్యూల్ ఏరియాలో లంబాడాలకు ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తారు..?

ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్..
గిరిజన ఉప ప్రణాళిక నిధులు వలస గిరిజనేతరులకు
దారా దత్తం చేస్తున్న ప్రభుత్వం..



**వెంకటాపురం,ప్రభాతవార్త** లంబాడీలు ఎస్టీలు కాదని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఆదివాసీలు రోడ్డు ఎక్కి పోరాటాలు చేస్తూ ఉంటే.. వలస వచ్చిన లంబాడిలకు షెడ్యూల్ ఏరియా లో ఇందిరమ్మ ఇల్లు ఎలా కేటాయిస్తారని ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ మండల పరిషత్ అధికారిని ప్రశ్నించారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ యందు ఆదివాసీ నవనిర్మాణ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం కంతి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కుంజ మహేష్ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో రాజ్యాంగ వ్యతిరేఖంగా వలస గిరిజనేతరులకు, లంబాడిలకు పెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం సరికాదని అన్నారు. అర్హత ఉన్న ఆదివాసీలకు ఇల్లు ఎందుకు కేటాయించ లేదన్నారు. వెంకటాపురం మండలం లో ఉన్న లంబాడిలకు ఇల్లు కేటాయించి ఇక్కడున్న ఆదివాసీల మనోభావాలు, ప్రయోజనాలు దెబ్బ తినేలా.. హక్కులకు భంగం వాటిల్లేలా మండల పరిషత్ అధికారి వ్యవహారిస్తున్నారని ఆరో పించారు. లంబాడిలు భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 సవరణ జరుగకుండా కేవలం జీ ఓ తో ఎస్టీ హోదా పొంది అప్పనంగా ఆదివాసీల హక్కులు అనుభవిస్తూ ఉన్నారని తెలిపారు. దీనితో ఆదివాసీలు మరింత అన్యాయానికి గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. బీసీ మర్రిగూడెం లో కొందరు లంబాడిలు ఇల్లు, భూములు కొనుగోలు చేసినట్టు తెలిపారు. మైదాన ప్రాంతానికి చెందిన లంబాడిలు ఏజెన్సీ లో గిరిజనేతరులతో సమానం అని వారికీ ఇంటి పన్నులు పంచాయతీ అధికారులు ఇవ్వడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీ లో లంబాడిలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తే సహించేది లేదన్నారు. మండల పరిషత్ అధికారి లంబాడి మహిళ పేరుతొ ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. గిరిజన ఉప ప్రణాళిక నిధులతో ఏజెన్సీ లో వలస గిరిజ నేతరులకు వలస లంబాడిలకు ఇల్లు ఎలా కేటా యిస్తారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం స్థానిక ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని కొందరు రాజకీయ నాయ కులు ప్రజలను మభ్యపెట్టడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. బర్లగూడెం గ్రామ పంచాయతీ కి మొదటి విడతలో మూడు ఇల్లు మాత్రమే కేటా యించారని తెలియజేశారు. గిరిజన పంచాయతీ అనే అధికార పార్టీ గిరిజనేతర నాయకులకు చిన్న చూపు అన్నారు. పెసా చట్టం ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఓటు కోసం ఆదివాసీ లను ప్రలోభ పెట్టడం, బలవంతం పెట్టడం చేస్తే అట్రాసిటీ కేసులు పెట్టె పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల పేరుతొ ఆదివాసీ గూడెల్లో ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే వారికీ సరైన బుద్ధి చెప్తామని అన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
జిల్లాలో రెండు విడతలగా ఎన్నికలు.
కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత.
స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు, 1290 వార్డులు, 87 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 59నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రా పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్.ఎస్.టి, 06 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 10 జెడ్పిటిసి స్థానాలకు 03 ఎస్టీ, 04 ఎస్సీ, 01 బీసీ, 01అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 69 ఎంపీటీసీ స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ, 22 బీసి, 19 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 09 ఎంపిపీ స్థానాల్లో 04 ఎస్టీ , 01ఎస్సీ, 03 బీసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటా యించామని అన్నారు. జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 110838 మహిళలు 118299 ఇతరులు 22 మంది కలిపి మొత్తం 229159, మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరి శీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటా యించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు 18004257109 ఫోన్ చేయాలని సూచించారు. ఓటర్లను భయాందోళనలకు గురి చేస్తే చర్యలు తప్పవని, పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అతిధి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వినతి.

కురుమెళ్ల శ్యామ్.

**మంగపేట అక్టోబర్l, ప్రభాత వార్త.** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అతిధి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కకు 2152 అతిధి అధ్యాపకుల సంఘం ములుగు జిల్లా నాయకుడు కురిమిళ్ళ శ్యామ్ వినతి పత్రాన్ని అందించారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలానికి వచ్చిన సీతక్కను కలుసుకుని కాంట్రాక్ట్ అధ్యాపకుల బదిలీలు, ఇటీవల జరిగిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకం వల్ల డిస్టర్బ్ అయిన అతిధి అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలని కోరడంతో పాటు పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు విన్న సీతక్క సానుకూలంగా స్పందించారు. అతిధి అధ్యాపకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని సీతక్క హామీ ఇచ్చారు.






## నాగభూషణం, వెంకటనర్సమ్మల సేవలు మరువలేనివి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

బోనకల్, ప్రభాతవార్త :



సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి బుంగా నాగభూషణం, ఆళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సిపిఐ సీనియర్ నాయకురాలు బుంగ వెంకటనర్సమ్మల సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండలంలోని ఆలపాడు గ్రామంలో అమరజీవి బుంగ నాగభూషణం ప్రథమ వర్ధంతి సభను బుధవారం జరిపారు. బుంగ నాగభూషణం బుంగ వెంకటనరసమ్మల చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు , తోట రామాంజనేయులు, పావులూరి మల్లికార్జున్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ లు పూలమాలలు వేసి నివాళులర్పించచారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ సిపిఐ బలోపేతానికి కృషి చేసిన వారిలో బుంగ నాగభూషణం ఒకరని, నిబద్దత గల కమ్యూనిస్టుగా పనిచేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన ఆందోళనలకు, ప్రజా ఉద్యమాలకు నాగభూషణం నేతృత్వం వహించి, ఆళ్లపాడులో నిరుపేదలకు భూ పంపిణీలలో కీలక భూమిక పోషించారన్నారు. అమరజీవి బుంగా వెంకటనర్సమ్మ ఆళ్లపాడు గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారని, ఆళ్లపాడు వాగుపై వంతెన నిర్మాణం, రహదారుల అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఆళ్లపాడు గ్రామ, సిపిఐ బలోపేతానికి కృషి చేసిన అమరులు బుంగ నాగభూషణం, బుంగ వెంకటనర్సమ్మ ల సేవలు అభినందనీయమని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, టిడిపి మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు , మండల నాయకులు మాతంగి శ్రీను, వంగాల నరసింహా, తోటపల్లి ఆనందరావు, ఏలూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు పారా మోహన్ రావు, టీడీపీ నాయకులు మరిదు బరకయ్య, ఆళ్లపాడు గ్రామ శాఖ కార్యదర్శి బెజవాడ నరేష్, బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ కార్యదర్శి గుడిదే కృష్ణ, చిరునోముల గ్రామ శాఖ కన్వీనర్ గుంపుల జయరాజు, బీజేపీ నాయకులు మరీదు పరుశురాం, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## నేడు మాంసం విక్రయాలు నిషేధం

బూర్గంపహాడ్ ,అక్టోబర్ 2, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, సారపాక గ్రామపంచాయతీల లో నేడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం అమ్మ వద్దు అని బుధవారం ఆయా పంచాయతీల ఈవోలు మహేష్ ప్రభాకర్ లు నోటీసులు జారీ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మాంసవిక్రయాలు జరపవద్దని ముందు రోజు నోటీసులు జారీ చేయడం పట్ల. పలువురు ప్రజాసంఘాలు , జాతీయ వాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కారేపల్లి ఎస్సై ఔదార్యం

**- జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు**

**- కోట మైసమ్మ జాతరకు వెళ్లే రోడ్డుకు గ్రావెల్‌తో మరమ్మత్తులు**

**- ధన్యవాదాలు తెలుపుతున్న పాలంపల్లి పంచాయతీ ప్రజలు**

ఇల్లందు టౌన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:



ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు తాము విధులు నిర్వహిస్తున్నాం కదా ఎవరితో మనకేంటి అనుకునే పరిస్థితుల్లో కారేపల్లి ఎస్సైగా పనిచేస్తున్న గోపి మాత్రం అందుకు భిన్నంగా నేనున్నానని భరోసా ఇస్తున్న వైనం. ప్రతి చిన్న సమస్యను తన సమస్యగా భావించి గంటల్లోనే వాటిని పరిష్కరించే నైజం అతనిది. అదేవిధంగా తాను విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు నేనున్నానని భరోసా ఇస్తూ కేసుల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. పోలీస్ స్టేషన్కు పైరవీరులతో కాకుండా నేరుగా రావాలని, న్యాయం బాధితుల పక్షాన ఉంటే వారికి అండగా ఉంటానని కరాకండిగా వ్యవహరిస్తున్న వ్యక్తి కారేపల్లి ఎస్సై గోపి. దసరా పండుగ అనంతరం సింగరేణి మండలంలోని ఉసిరికాయలపల్లి పంచాయతీలో అంగరంగ వైభవంగా జరిగే కోట మైసమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారనేది వాస్తవం. కోట మైసమ్మ ఆలయం వద్ద జరిగే జాతరకు ఇల్లందు నుంచి వచ్చే భక్తులకు పొలంపల్లి పంచాయతీ వద్ద నుంచి గ్రావెల్ పోయించడం పలువురు హర్షిస్తున్నారు. దింతో పొలంపల్లి ప్రజలతో పాటు జాతరకు వచ్చే భక్తులు ఎస్ఐ ను కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- ఆవరణలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు నాటాలి**

**- తల్లి - శిశు ఆరోగ్యంపై చర్చించిన కలెక్టర్**

పాల్వంచ రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:






జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం పాల్వంచ మండలం తోగూడెం-2 అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పోషణ్ వాటిక (న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు విషయమై అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారానికి తోడ్పడే కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు నాటాలని, వాటిని సమర్థవంతంగా సంరక్షి ంచడం ద్వారా చిన్నారులు మరియు గర్భిణి, పాలిచ్చే తల్లులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లి-శిశు ఆరోగ్యంపై విశేషంగా చర్చించారు. ముఖ్యంగా ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం పంపిణీ విధానం పై సమీక్ష జరిపి, తల్లుల నుండి నేరుగా "బాలామృతం" వినియోగం ఎలా జరుగుతోంది? పిల్లలు తీసుకుంటున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అన్న అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. తల్లులు అందిస్తున్న సమాధానాలను శ్రద్ధగా విని, అవసరమైన చోట తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోషకాహార లోపం రాకుండా అంగన్వాడి కేంద్రాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి అంగన్వాడి కేంద్రం సమయానికి ఇంటికి తీసుకెళ్లే పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులు ఆహారం తీసుకునేలా పర్యవేక్షి ంచాలి. పోషణ్ వాటికల ద్వారా స్వయం పూర్ణత సాధించడమే లక్ష ్యం కావాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఎంపీడీఓ, సూపర్వైజర్ అశోక , ఏపీఓ తదితర అధికారులు

# దాసరి సౌజన్యంతో నిర్మించిన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు..

**- అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే..**

**- నేడు గంగారం రానున్న మంత్రి తుమ్మల**

సత్తుపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త :








జన్మనిచ్చిన పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలని తను సంపాదించిన దాంట్లో కొంతమేర వెనకేసిప్రజల అవసరాల కోసం ఖర్చు చేయాలని మానవతా దృక్పథంతో ముందుకొచ్చి గంగారం గ్రామంలో కోట్లాది రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు చేసి పలువురు మెప్పు పొందుతున్నారు మాజీ ఎంపీపీ దాసరి వెంకట్రామిరెడ్డి (చిట్టి నాయన ) కుమారుడు మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి. తన సొంత గ్రామమైన గంగారంలో అన్ని వర్గాల ప్రజలు సకల సౌకర్యాలతోసుఖసంతోషాలతో ఉండాలని గత కొంతకాలం నుంచి గ్రామంలో యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి సొంతంగా కోట్లాది రూపాయల ఖర్చు చేసి ప్రజలకు అవసరమైన పనులు చేసుకుంటూ వస్తున్నారు. దీనిలో భాగంగా సొంత పురిటి గడ్డ గంగారంలో వివిధ కులాలు ప్రజలకు దాదాపు కోట్లాది రూపాయల నిధులు హెచ్చించి ఈ దిగువ తెలిపిన నిర్మాణాలు చేపట్టి నా వాటిని గురువారంరాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయి తలుపెట్టారు. శ్రీ విశ్వేశ్వర స్వామి సమేత విజయ కనకదుర్గ దేవి మండపము, అలాగే దేవాలయం ఆర్చ్ ల నిర్మాణం, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని బొడ్రాయి ఏర్పాటు, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ నూతన భవనం ఏర్పాటు, యాదవ కులస్తులు అందరూ కలిసి శుభ కార్యక్రమాలు గాని, సమావేశాలు ఏర్పాటు చేసుకోవటానికి వారికి నూతనంగా కమ్యూనిటీ భవనం నిర్మాణం, అలాగే క్రైస్తవ లకు సాలెమ ప్రార్ధన మందిరాన్ని నూతనంగా నిర్మాణం చేపట్టారు, రాష్ట్ర ప్రధాన రహదారి లోని డివైడర్ల మీద ఆంధ్రాలోని కడియం నర్సరీ నుంచిఎంతో విలువైన పూల చెట్లను తెచ్చి నాటారు, గ్రామాన్ని సురక్షి తంగా నిఘా నీడలో ఉంచడానికి గాను సీసీ కెమెరాల ఏర్పాటు, తదితర వాటిని యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన పై కార్యక్రమాలను మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు చేతుల మీదుగా ప్రారంభించడానికి మధుబాబు సైన్యం ఏర్పాట్లు చేసింది.

# ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం మరియు సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

# సత్తుపల్లి ప్రజలకు దసరా శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే...

సత్తుపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త :



సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు దసరా పండగ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్లు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం తెలుగు ప్రజలు జరుపుకొని ఈ పండగ చెడుపై విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే విజయదశమి పండగ పర్వదినాన రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ఎమ్మెల్యే దంపతులుదసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజయదశమి శుభాకాంక్షలు: ఐటీడీఏ పీవో

భద్రాచలం ప్రభాతవార్త:



హిందువుల ముఖ్యమైన పండుగ, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి (దసరా)ను భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు మరియు గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు, సేవలందిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఆదివాసి గిరిజనులకు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ సాంప్రదాయ ప్రకారం భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో ఇంటిల్లిపాది జరుపుకునే పండుగ దసర అని, తొమ్మిది రోజులపాటు దుర్గాదేవిని వివిధ రకాల శక్తి రూపాలతో అలంకరణ చేసి పూజలు చేస్తారని, పదవరోజు కుటుంబం అంతా కలిసి ఆనందంగా దసరా పండుగ జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ పల్లెల్లోని పెద్దలు చెప్పిన చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక, పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసుకున్న రోజు అని, ఈ సందర్భంగా రావణ వద, జమ్మి ఆకుల పూజ చేయడం రివాజు అని, జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంతో దసరా పండుగ జరుపుకుంటారని ఆయన అన్నారు. ఆదివాసి మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉండే గిరిజన కుటుంబాలు చాలా ఘనంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని, అలాగే గిరిజనులందరూ సుఖశాంతులతో

## అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన హోంగార్డు కుమార్తెను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:
మంగళగిరిలో జరిగిన 36 వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ నేషనల్ అథెటిక్స్ లో 800 మీటర్స్ పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 3 వ స్థానం సాధించిన ఎస్.కె అఫ్రీన్ (ఖమ్మం జిల్లా హోంగార్డు ఆఫీసర్ ఎస్కె రహీం కుమార్తె)ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం అభిందించారు. అదేవిదంగా కోచ్ లీదీ గౌస్ ఆధ్వర్యంలోగత నెలలో జరిగిన సౌత్ జోన్ రాష్ట్రస్థాయిలో 800 మీటర్ పరుగు పందెంలో మొదటి స్థానంలో గోల్డ్ మెడల్, 44 రిలే లో 2 స్థానం సిల్వర్ మెడల్, జూనియర్ నేషనల్ స్టేట్ మిట్ లో 800 పరుగు పందెంలో గోల్డ్ మెడల్



సాధించారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ సురేష్, హోగార్డ్ అసోసియేషన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఖమ్మం అక్టోబర్ 1, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఒరుగల్లు శ్రీభద్రకాళీ దేవి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దసరా శరన్నవరాత్రి మహోత్స వాలలో భాగంగా బుధవారం ప్రాత:కాల సమయంలో మహిషాసుర మర్థిని అలంకరణలో




ఉన్న అమ్మవారిని ఎంపీ రవిచంద్ర దర్శించుకుని గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఎంపీ రవిచంద్రకు పూలమాల వేసి, కండువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విధుల నిర్వహణలో రాజీ లేదు...

- మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్
- నిబంధనలు మనకు మార్గదర్శి గ్రంథాలు
- రిటర్నింగ్ అధికారులకు కీలక సూచనలు
- ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తత అవసరం






ప్రభాతవార్త, ఖమ్మం, అక్టోబర్ 01:
ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాల్సి న అవసరం ఉందని మాస్టర్ ట్రైనర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ అన్నారు.డిపిఆర్సి భవనంలో బుధవారం నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన పరిధిలో గల విధులు, హక్కులు, నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరికి అందించిన హ్యాండ్‌బుక్ ఎన్నికల విధానంలో భగవద్గీత/ఖురాన్/బైబిల్ వంటిదని, అందులోని మార్గదర్శకాలను తప్పకుండా అనుసరించాలని పిలుపునిచ్చారు. ముఖ్య నిబంధనలను పునరావృతంగా పరిశీలించి, గుర్తు పెట్టుకోవాలని సూచించారు.రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా హితవు పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 20 రోజుల్లో పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి..

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- సమయానికి రైస్ డెలివరీపై మిల్లర్లకు స్పష్టమైన హెచ్చరిక
- ఎఫ్‌సిఐ గోదాముల్లో స్పేస్, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని సూచనలు
- అక్రమ రేషన్ బియ్యం కొనుగోలుపై పీడీ యాక్ట్ కేసులు తప్పవు



ప్రభాతవార్త, ఖమ్మం, అక్టోబర్ 1:
ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రైస్ డెలివరీని 20 రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మిల్లర్లకు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన ఆయన, ఖరీఫ్ సీజన్‌కి చెందిన 11,500 మెట్రిక్ టన్నుల రా రైస్, 3,500 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ ఎఫ్‌సిఐకి త్వరితగతిన సరఫరా చేయాలని సూచించారు.ఎఫ్‌సిఐ అధికారులు గోదాముల్లో అవసరమైన స్పేస్, అప్రోచ్ రోడ్లు కల్పించాలని ఆయన ఆదేశించారు. గత రబీ సీజన్‌కు సంబంధించిన 42 వేల మెట్రిక్ టన్నుల రైస్ సరఫరా రోజుకు 600 మెట్రిక్ టన్నులను మించకపోవడానికి కారణాలను కూడా అడిగి తెలుసుకున్నారు.రవాణా చార్జీల బిల్లులు శనివారానికి సమర్పిస్తే వాటిని ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. మిల్లర్ల పూర్తి సామర్థంతో మిల్లింగ్ చేసి నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని హెచ్చరించారు. నాణ్యమైన గన్నీ బ్యాగులను మిల్లర్ల దగ్గర నుంచి స్వీకరిస్తామని కూడా చెప్పారు.అక్రమ రేషన్ బియ్యం కొనుగోలు చేసిన వారు పీడీ యాక్ట్ కింద కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. సన్న వడ్ల మిల్లింగ్ సామర్థం, సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాయాలని తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కేటాయింపుల కోసం 10 శాతం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరిగా సమర్పించాలని మిల్లర్లను ఆదేశించారు.జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఎఫ్‌సిఐ అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ధర్మవిజయానికి ప్రతీక విజయదశమి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

ఖమ్మం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:
ధర్మం అధర్మంపై గెలిచిన చారిత్రక ఘడియ.. సత్యం అబద్దాన్ని జయించిన పవిత్ర క్షణం.. సమాజంలో మేలుకి మార్గం చూపిన శుభదినం – అదే విజయదశమి. ఈ మహత్తర పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ధర్మబలం మన ప్రతి ఇంటిని కాపాడాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయదశమి పండుగ మన భారతీయ సంస్కృతికి గర్వకారణం. రామచంద్రుడి బాణం



రాక్షసత్వాన్ని నిర్మూలించినట్లే, మన జీవితాల్లోని చెడు, అబద్ధం, అన్యాయం తొలగిపోవాలని, ధర్మాన్ని ఆశ్రయించినవారికి ఎప్పటికీ విజయం సొంతమవుతుందనే నమ్మకాన్ని ఈ పండుగ ప్రతి ఒక్కరికీ జ్ఞాపకం చేస్తుంది" అని, దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.




## రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డుకు 34 లక్షల భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



గత ఏడాదిలో మాదారం నుండి ఖమ్మం విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు చందర్ బీటి 915 కు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ నేపథ్యంలో యాక్సిస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము రూ. 34 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హోంగార్డు కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోమ్ గార్డ్ సురేష్, ఎం సురేష్ కుమార్ క్లస్టర్ హెడ్) అరుణ(బ్రాంచ్ మేనేజర్ )బి.మాన్సింగ్(బ్రాంచ్ సేల్స్ మేనేజర్) జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా శ్రీను, మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, జాతీయ ఉపాధ్యక్షులు 21 వెంకటేశ్వర్లు, వెంకన్న, రమేష్, నాగరాజు, కోశాధికారి నీరజ, రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్ విప్లవ కుమార్ కు సన్మానం

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 01(ప్రభాత వార్త):** కాంగ్రెస్ పార్టీ అనుబంధ అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ ఎన్నికైన సందర్భం పురస్కరించుకుని స్థానిక మున్నూరు కాపు హాస్టల్ నందు మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది.. జివివివి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో మున్నూరు కాపు రాష్ట్ర, జిల్లా నాయకులు పొదిల రవికుమార్,శెట్టి రంగారావు,వసుపులేటి దేవేందర్,కనిశెట్టి నర్సయ్య,కార్పోరేటర్లు చామకూరి వెంకట నారాయణ,రాపర్తి శరత్ మరియు కేదాసు నర్సయ్య మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద బాధ్యత రావడం దానికి కారకులైన డిప్యూటీ సిఎమ్ శ్రీ మల్లు బట్టి విక్రమార్క స్థానిక మంత్రులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియచేస్తూ విప్లవ్ కుమార్ కు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకటనారాయణకు అభినందనలు తెలియచేసి సన్మానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాసరావు, కర్నాటి సోమయ్య, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, చౌడం నరసింహారావు, మాటేటి రవి, కోనేటి నారాయణ, కాసిన్ని శ్రీనివాసరావు,తిరుమలశెట్టి జయప్రకాశ్,ఆర్ కె నాయుడు, బీరెడ్డి రమేష్, రాము , బ్రహ్మం, జంగిపల్లి ప్రసాద్, సిద్దెల నగేష్ మరియు ఆయా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అన్ని సీట్లలో పోటీచేస్తాం

### - సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 01 ః**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మణుగూరు మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ, 14 పంచాయతీల్లో పోటీచేస్తామని సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని క్యాడర్ అంతా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అన్ని స్థానాల్లో సీపీఐ పోటీలో నిలబడుతుందన్నారు. ఎన్నికల్లో పొత్తులు ఉన్నాలేకున్నా పోటీలో నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జంగం



మోహన్‌రావు, వై.రాంగోపాల్, సోందె కుటుంబరావు, సర్వర్, వీరయ్య, భిక్షం, జీవీ, సీతారాములు, నిర్మల, సుజాత, రమేష్, దశరథం, వేర్పుల నరేష్, బాడిశ సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.




## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న....

### - రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ

**చుంచుపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ అన్నారు. పలు అన్నదాన కారక్రమాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం రామాంజనేయకాలని, లక్ష్మీ ్మదేవిపల్లి మండలం కారుకొండ రామవరం లో నవరాత్రులలో భాగంగా కొలువైన ఉన్న అమ్మవారి సాక్షాత్ ఏర్పాట్ చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ ఈ కార్యక్రమములో ఏడవల్లి మాట్లాడుతూ... నవరాత్రులు అందరూ కూడా అమ్మవారిని నియమ నిష్ఠలతో పూజిస్తే అందరికీ కూడా ఆయువు ఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు,పిల్ల పాపలతో సంతోషంగా ఉంటారని అన్ని



దానాల కంటే అన్నదానం మిన్న అమ్మవారి సన్నిధిలో అన్నదానం తింటే పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కోరుకొండ రావవరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు,వెంగళ రావు,మలోత్ లక్ష ్మణ్,యూత్ నాయకులు తాటి పవన్,కొప్పుల రమేష్ రామాంజనేయ కాలనీ,నాగేష్,బండి భాస్కర్,మరియు యూత్ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు

## కాంట్రాక్టు కార్మికులకు అందని లాభాల బోనస్..

**ఇల్లందు అర్బన్, అక్టోబర్1, ప్రభాతవార్త:**



ఈనెల 22న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సింగరేణి చైర్మన్ ప్రకటించిన సింగరేణి లాభాల వాట దసరా పండగకు వేయలేదని బుధవారం సింగరేణి కాంట్రాక్టు కార్మికులు డిపార్ట్మెంట్ల వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ సంధ్బంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకబ్ షావలి, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నీటి మీద మూటలు అయ్యాయని విమర్శించారు. గెలిచిన సంఘాలు కూడా కాంట్రాక్టు కార్మికుల బోనస్ మీద పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండగ బతుకమ్మని, ఈబతకమ్మ పండుగకు ఇటు జీతాలు పడక, అటు లాభాల బొనస్ పడక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఒకే పని ప్రదేశంలో పర్మినెంట్ కార్మికులకు 1,96,000 600 రూపాయలు, రెండు రోజుల ముందే బోనస్ వేసి, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించిన 5,500 రూపాయలు అకౌంట్లో వేయలేదు అన్నారు.సింగరేణి అధికారులు కార్పొరేట్ నుంచి సర్క్యులర్ లేటుగా పంపారని, ఇల్లందు అధికారులు అంటి ముట్టనట్టుగా ఈరోజు సంతకాలు పెట్టడంతో లేట్ అయిపోయిందన్నారు. దీని మూలాన ఇల్లందులో 350 మంది కార్మికులు పండుగకు పస్తులు ఉండాల్సి న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఎడల మొదటి నుంచి సింగరేణి యాజమాన్యం ద్వితీయ పౌరులుగా కూడా గుర్తించడం లేదన్నారు. ఇప్పటికైనా తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు లాభాల బోనస్ అందించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, తరుణ్, జమున, గంగ, రాజేశ్వరి, మంజు, చిలకమ్మ, దుర్గ, సుమలత, స్వాతి, లీలావతి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి 43 శాతం..

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 1: ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియా సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం వి.కృష్ణయ్య తెలిపారు. బుధవారం జింఎం కార్యలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 4.42 లక్షల టన్నులకు గాను 1.88 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 43 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.11 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.69 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.16, ఇల్లందు ఏరియా లో మొత్తం 1.96 లక్షల టన్నుల బొగ్గు



బట్వాడా చేయడం జరిగిందనీ తెలిపారు. సెప్టెంబర్ నెలలో 3 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటయించిన వార్షిక బొగ్గు లక్ష ్యం 18.83 లక్షల టన్నులకు గాను 12.54 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 67 లో ఉన్నామన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు

## గులాబీ జెండా ఎగరేయాలి

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్

**ఆశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశానుసారం ఈరోజు మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ అధ్యక్షతన అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు లో మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుండి బి ఆర్ ఎస్ పార్టీ తరుపున జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో పోటీలో ఉండే ఆశావాహుల అభ్యర్థుల పేర్లను సేకరించి జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లి వారి అగేశానుసారం రెండు లేదా మూడు రోజుల్లో వారి పేర్లను అధిష్టానం నిర్ణయం ప్రకారం అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు. ఎన్నికలలో కార్యకర్తలు శక్తివంతం లేకుండా కృషి చేసి పార్టీ గెలుపుకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మరి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొలుమల్లారెడ్డి సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు ఈదర సత్యనారాయణ, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు చల్లా రాజేష్ , భాగవతపు సతీష్ దుర్గారావు కోరం రామారావు బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర దహనం

**ఆశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 1 :**



మొండికుంట గ్రామంలో రాజీవ్ స్ట్రీట్ నందు నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రుల కార్యక్రమాల సందర్భంగా బుధవారం సాయంత్రం మహిషాసుర దహనం కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిషాసుర ప్రతిరూపాన్ని తయారు చేసి ,ఆ ప్రతిరూపాన్ని గ్రామంలో ఊరేగింపు చేసి మండపం ప్రాంగణంలో దహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు గ్రామప్రజలు ,భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**బూర్గంపహాడ్ అక్టోబర్ 2 ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్. మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో సిపిఐ పార్టీ కార్యవర్గ సమావేశం బుధవారం జిల్లా సమితి సభ్యులు అలవాల సీతరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముద్వ వెంకటేశ్వరరావు(లడ్డ ) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, కలిసివొచ్చే మిత్రపక్ష పార్టీ లతో ఎన్నికల బరిలోకి వెళ్తామని, మిత్రపక్షాలతో పొత్తు కుదరకపోతే ఒంటరిగా అయినా బరిలో నిలుస్తామని అన్నారు. అందుకు పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన మనం చేసిన ప్రజాపోరాటలే విజయానికి దోహద పడుతాయని అన్నారు. మండలం ప్రజలు సిపిఐ పార్టీ తరపున నిలబడిన ప్రజాప్రతినిధులను అత్యధిక సంఖ్యలో గెలిపించి, ప్రజా సమస్యలను పరిష్కరించే అవకాశం కల్పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు మోసపురిత మాటలను నమ్మకుండా నిత్యం ప్రజలకోసం పోరాడే సిపిఐ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి. స్నబ్క. నాగేశ్వరావు,సహాయ. కార్యదర్శులు పాండవుల బిక్షం, ముదిగొండ బాలకృష్ణ, సిద్దారపు సుబ్బారెడ్డి,శంకర్ రెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, కూరపాటి దాసు, ఖ్లీ. సాజిద్,మాల్సు ర్,పిచ్చమ్మ, వెంకటేశ్వర రెడ్డి, రాంబాబు, బలరాం,కాటూరి రాము, తదితరులు పాల్గొన్నారు.



# లారీ యూనియన్ డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం




**టేకులపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
దసరా పండగ సందర్భంగా కార్మికులకు టిప్పర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఖాకీ దుస్తులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. మక్కలబోడు వద్ద అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ఆయన లారీల యార్డు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....లారీ డ్రైవర్లు లోడింగు కు వెళ్ళే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మితి మీరిన వేగంతో వెళితే ప్రమాదాలు జరుగుతాయి అని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వలన యార్డులో ఎటువంటి చోరీలకు అవకాశం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు కోరం సురేందర్ , అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు నెలవెల్లి నరసింహ రావు,వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజనేతరులకు కేటాంచిన జడ్పీ ఛైర్మన్ స్థానాలు రాజ్యాంగ విరుద్ధం : రమణ బాబు

## భద్రాద్రి, ఆదిలాబాద్ కొమురం భీమ్ జిల్లాల జడ్పీ ఛైర్మన్ స్థానాలు ఎస్టిలకే కేటాయించాలి

**గుండాల, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**
భద్రాద్రి, ఆదిలాబాద్ కొమురం భీమ్ జిల్లాల జడ్పీ ఛైర్మన్ స్థానాలు ఎస్టి లకే కేటాయించాలని గిజనేతల కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని ఏపీఎస్పీ మండల అధ్యక్షుడు పొనెం రమణబాబు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు కేటాయించిన రిజర్వేషన్ నిలిపివేయాలని,5వ షెడ్యూల్ ప్రాంతంలో జడ్పిటిసి ఎంపిటీసీ రిజర్వేషన్లను గిరిజనులకి కేటాయించాలని మాట్లాడుతు, ఐదవ షెడ్యూల్ భాగంలో గిరిజనేతర్లకు( జనరల్) కేటాయించడం రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 242(డి ) ప్రకారం జిల్లా పరిషత్ మండల పరిషత్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులు స్థానాలు షెడ్యూల్డ్ తెగలకే కేటాయించారు. నిజానికి ఆదివాసీ రక్షణకోసం చేసిన చట్టాలను మార్చడం సులభం కాదుకబట్టే ఆదివాసీ చట్టాలను దౌర్జన్యంగా రాజకీయ ఎత్తుగడలతో 5వ షెడ్యూల్ భూభాగాన్ని మండలాలుగా, జిల్లాలుగా విభజించి పరిపాలన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గిరిజనేతర రిజర్వేషన్ లో 5 వ షెడ్యూల్ ప్రాంతం లో విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 19 (5) (6) ప్రకారం ఏజెన్సీ ఏరియాలో గ్రామసభ అనుమతి లేనిదే గిరిజనేతరులకు అనుమతించబడదు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియదా అని ప్రశ్నించారు?అధిక ఆదివాసీ జనాభా కలిగిన జిల్లాలో జిల్లా పరిషత్



స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి,ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జిల్లా పరిషత్ రిజర్వేషన్ లో ఆదివాసులు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్,కొమురం భీమ్, మహబూబాబాద్ జిల్లాలో జనరల్ స్థానాలుగా ప్రకటించడం ఆదివాసీ చట్టాలను పూర్తిగా అణిచివేతకు గురి చేయడమే అన్నారు.ఆదివాసీలు అధికజనాభా ఉన్న ఏజెన్సీ మండలాలలో జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను జనరల్ ఇతర వారికి రిజర్వ్ చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం వల్ల భారత రాజ్యాంగం 5 వ షెడ్యూల్ 1/70 పెసా చట్టాలను నిరుగార్చే ప్రయత్నమే అవుతోందన్నారు.కావున 5 వ షెడ్యూల్ ప్రాంతం జిల్లాల్లో జడ్పి ఛైర్మన్, అలాగే జడ్పీటీసీ స్థానాలను ఎస్టీ రిజర్వేషన్లు సరి చేయాలని డిమాండ్ చేశారు.5 వ షెడ్యూల్ హక్కులను హరించేలా ప్రభుత్వ విధానము ఉందని అక్కడ నివసిస్తున్న స్థానిక ఆదివాసీ ప్రజల అవకాశాలను దూరం చేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాజ్యాంగ విరుద్ధంగా దొడ్డిదారిలో ఎస్టీ జాబితాలోకి వచ్చిన లంబాడీల వల్ల ఆదివాసిలకు 50 సంవత్సరాలు విద్యా, ఉద్యోగం రాజకీయ రిజర్వేషన్ల అణచివేత గురి కావడం జరిగిందని, ఇక ఆదివాసి సమాజం సహించేది లేదని ఆదివాసీలామంతా ఐక్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నికలను బహిష్కరించాల్సి వస్తుందని ప్రభుత్వని హెచ్చరించారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ ర్యాలీ..

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
రెండేళ్లుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిరసిస్తూ విభజన విద్యార్థి సంఘాలు బుధవారం ప్రచారం నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఇప్పటికైనా శాంతిని నెలకొల్పే విధంగా ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకోవాలని, భారత ప్రభుత్వం కూడా పాలస్తీనాకు అండగా నిలబడాలని, పాలస్తీనా ప్రజల మృత్యు ఘోష ఆగాలని ఈనెల 7వ తేదీన ఇల్లందు పట్టణంలో నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. పట్టణ పరిసర ప్రాంతాల్లోని విద్యావేత్తలు బార్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు, వ్యాపారవేత్తలు, విద్యాసంస్థల యాజమాన్యాలు, పట్టణ ప్రముఖులందరూ కూడా ఈ కార్యక్రమంలో మమేకమై రావాలన్నారు. ఈ కార్యక్రంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాస



శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ, పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి సాంబ, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు, పి. డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి గణేష్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఈర్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహనకు సహకరించలి

## - సహాయ జిల్లా ఎన్నికల అధికారిని బి.మల్లీశ్వరి

**టేకులపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచుల ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సహాయ జిల్లా ఎన్నికల అధికారిని,ఎంపీడీవో బి.మల్లీశ్వరి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.జడ్పిటిసి, ఎంపిటిసి గ్రామ పంచాయితీల ఎన్నికల రిజర్వేషన్స్ పత్రాలను అన్ని పార్టీల ప్రతినిధులకు అందజేశారు.ఈ సమావేశంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను టేకులపల్లి మండలంలో కచ్చితంగా 2992025 నుండి ఎన్నికల



ప్రక్రియ ముగిసే వరకు అమల్లో ఉంటుందని ఎం సి సి అమల్లో ఉన్నంతవరకు ప్రభుత్వ కార్యాలయాల ప్రదేశాలు, ప్రైవేట్ భవనాలు, స్కూళ్లలో,ఎటువంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, జెండాలు, హోర్డింగ్స్ ఉండకూడదని తెలియజేశారు. ఎటువంటి మీటింగ్లు సమావేశంలో ఏర్పాటు చేసుకున్న పోలీస్ వారి అనుమతి తప్పనిసరి అని అన్నారు.రాజకీయ నాయకులపై కానీ పోటీ చేయు అభ్యర్థులపై కానీ వ్యక్తిగతంగా ఎటువంటి ఆరోపణలు విమర్శలు చేసుకోకుండా టేకులపల్లి మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరగాలని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కుల వివక్షత పై కెవిపిఎస్ పోరాడుతుంది..

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



కుల వివక్షత పై కెవిపిఎస్ పోరాటం జరుపుతుందని కెవిపిఎస్ జిల్లా నాయకులు మన్నెం మోహన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సీఎస్పీ బస్తి గ్రామపంచాయతీ దేవులపల్లి యాకయ్య నగర్ లో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆవిర్భావ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998వ, సంవత్సరంలో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు కుల వివక్షత పై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే నినాదంతో కెవిపిఎస్ ముందుకు సాగుతుందన్నారు. కుల వివక్షత ఏ రూపంలో ఉన్నా పోరాటం చేస్తామన్నారు. దేశంలో మనువాదాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఆర్ఎస్ఎస్, బిజెపి దళితుల పైన, బలహీన వర్గాలపైన దాడులు చేస్తుందన్నారు. మహిళలు, బాలికల పైన అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. బాధితులకు అండగా నిలబడకుండా పాలకులు నిందితులకు వత్తాసు పలకడం దారుణం అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కెవిపిఎస్ నూతన గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా కోటమ్మ, గట్టు రాజు లతోపాటు మరో పదకొండు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు వజ్జా సురేష్, కోటమ్మ, రాజు, సుజాత, నీలారాణి, వైకుంఠం, వెంకన్న, వీరభద్రం, భవాని, సంతోష, ముంగ తదితరులు పాల్గొన్నారు

# ఒంటి కాలు మీద హాస్టల్ కార్మికుల నిరసన..

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ డైలీ వెజ్, ఔట్సోర్సింగ్ వర్కర్లు ఒంటి కాలు మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మెయిన్ రోడ్డు వద్ద హాస్టల్ కార్మికులు చేపడుతున్న దీక్ష 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అబ్దుల్ నబీ కృష్ణ మాట్లాడుతూ హాస్టల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని గత 20 రోజులుగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో దసరా పండుగ చేసుకుంటూ ఆనందంగా ఉంటే హాస్టల్ కార్మికులు పస్తులు ఉండి నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు అన్నారు. ప్రభుత్వం హాస్టల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన సమ్మె శిబిరాన్ని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాకంగి హరికృష్ణ, భయ్యా అభిమన్యు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయం ముత్తయ్య, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, లక్ష్మీ నారాయణ, స్వామి, రామ్ కల, పద్మ, రాజు, నాగులు, జయ, స్వరూప, ప్రసాద్, లక్ష్మణ్, నగేష్, హాస్టల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్తదాన శిబిరం పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రం అశ్వారావుపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం చాలా విలువైనదన్నారు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని ప్రతి ఆరోగ్యవంతుడూ సమయానికి రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలు రక్షి ంచబడతాయన్నారు.

అదేవిధంగా లయన్స్ క్లబ్‌లో గతంలో విశిష్ట సేవలు అందించిన పెద్దలను ఘనంగా సన్మానించారు. పిల్లల కోసం లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ను ఎమ్మెల్యే ప్రారంభించి చిన్నారులు ఆనందంగా ఆడుకునే వాతావరణం కల్పించినందుకు లయన్స్ క్లబ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర లయన్స్ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20 రోజుకు చేరిన దినసరి కార్మికుల సమ్మె




అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త

ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల్లో పనిచేసే దినసరి కార్మికుల నిర్వహిస్తున్న సమ్మె 20 రోజుకు చేరింది. బుధవారం సమ్మె శిబిరంలో కార్మికులు అర్ధ నగ్నంగా మోకాళ్లపై నిలుచొని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ జేఏసీ నాయకులు బైట నాగేశ్వరరావు మాట్లాడుతూ దసరా పండగకు దినసరి కార్మికుల తమ ఇళ్లకు సెలవులపై పిల్లలు వచ్చినప్పటికీ గత ఐదు ఆరు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో ఉపవాసంతో గడపాల్సిన పరిస్థితికి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మురారి రఘు అప్పారావు దాసు బుచ్చన్న వెంకట్ రాజు ఆదిలక్ష్మి ్మ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## పాకశాలకు వంట సామాగ్రి అందజేత

హుజూర్ నగర్ రూరల్ , అక్టోబర్ 01, ప్రభాతవా



మండలం బూరుగడ్డలోని శ్రీ ఆదివరాహ వేణుగోపాల లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవాలయానికి భక్తులు వంట సామాగ్రి బుధవారం అందజే శారు నర్సాయిగూడెం గ్రామానికి చెందిన ఊదల గణేష్ ఆలయంలోని పాక శాలకు రూ 11,316 విలువైన వంట సామాగ్రి విరాళంగా అందజేశారు.దాత గణేష్ కు ఆలయ అర్చకులు హరీష్ కుమార్ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమమలో రాములమ్మ, వెంకటేష్ ,శివకృష్ణ, వినయ్ ,వంశీకృష్ణ ,అలివేలమ్మ ,పద్మ, లక్ష్మీ ్మ పాల్గొన్నారు .

## పేద కుటుంబానికి రూ 10 వే ల ఆర్థిక సహాయం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 1, ప్రభాత వార్త:

పట్టణం లోని 18 వార్డ్ శ్రీనగర్ కాలనీ కి చెందిన నిరుపేద పిల్లుట్ల భూదేవమ్మ అకాల మరణం చెందగా వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది ల్లో ఉన్న విషయం తెలుసుకుని 19 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్, తెలంగా ణ విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షు లు పెండెం తారక్ గౌడ్ వారి మిత్రబృందం కలిసి రూ 10 వేల సహాయం బుధవారం కుమా రులు పిల్లుట్ల లింగయ్య, సైదులు లు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ కే సైదా, మాజీ కౌన్సిలర్ వల్లపు దాసు యల్లమ్మ వెంకటేశ్వర్లు, పిల్లుట్ల నర్సింహా, బానోతు రమ్య, జాలా ప్రశాంత్, బానోతు నాగ, షేక్ నాగుల మీరా, పాల్గొన్నారు

## శ్రీ కాళికాదేవి అవతారంలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవాలయంలో అమ్మవారు భక్తులకు బుధవారం 10వ రోజు శ్రీ కాళికా దేవి అలంకరణలోభక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారికి ఉదయం నుండి విశేష పూజాకార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు ఘనంగా నిర్వహించారు.పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలునిర్వహించారు. అదే విధంగా కుంకుమ పూజలు చేశారు. చివరి రోజు పెద్దఎత్తున బతుకమ్మలను ఆలయానికి తీసుకువచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ మార్కును చూపాలి



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిపిఐ మార్కును చూపించాలనిఅశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం పిలుపునిచ్చారు. బుధవారంసిపిఐ పార్టీ ఆఫీస్‌లో మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు అధ్యక్షతనజరిగిన సమావేశంలో సలీం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో సిపిఐ పార్టీ తనమార్కును చూపించాలని, ఇప్పటినుండే కార్యకర్తలు నాయకులు సమాయత్తమై పనిచేసిమీరేలెన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించేవిధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికలకు కూడాఎంతో సమయం లేదని పట్టణంలో ఉన్న సిపిఐ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుండేకష్టపడి పనిచేసి ఎన్నికలలో వీలైనన్ని స్థానాలలో సిపిఐ పార్టీ నీగెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు.మనం ప్రజల కోసం చేసినఉద్యమాలు, పోరాటాలే మనకు విజయం చేకూర్చి పెడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వారావుపేటమండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు, సిపిఐ అశ్వారావుపేట పట్టణకార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ అశ్వారావుపేట మండల,పట్టణ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని దేవిగా అమ్మవారు

దమ్మపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలోదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారు బుధవారం మహిషాసు రమర్ధిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, కుంకుమ పూజలునిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మలతో మహిళలు సందడి చేశారు.

## ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

దమ్మపేట రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త :

నిరుపేదలైన ఆర్యవైశ్యలకు విద్య, వివాహాలకు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా,వివాహ సహాయ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా ,వివాహ సహాయ ట్రస్టు అధ్యక్షులు దేవి ప్రసాద్ అన్నారు. బుధవారం దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిరుపేదలైన ఆర్యవైశ్యులు ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నిరుపేదలైన ఆర్యవైశ్యుల కొరకు 2012లో ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 333 మంది విద్యార్థులకు, 15 మంది వివాహ నిమిత్తం ఆర్థిక సహాయం అందించామన్నారు. దమ్మపేట, పాల్వంచ, కొత్తగూడెం ,చంద్రుగొండ ,ములకలపల్లి, బూర్గంపాడు, లక్ష్మీ ్మదేవి పల్లి, మంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన వారు అక్టోబర్ 6 తేదీ నుండి 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కొరకు 98481 83504 ఫోన్ నెంబర్ సంప్రదించాలని కోరారు.




## మంత్రి తుమ్మలను కలిసిన ఆలపాటి



దమ్మపేట అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని గండుగులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను ఆయిల్ ఫామ్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్. బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ నెల 4న జరిగే రాష్ట్రస్థాయి ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రావలసిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావును,, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను ఆయన ఆహ్వానించారు. ఆయన వెంట నాయకులు బండి భాస్కర్, ఫైడి వెంకటేశ్వరరావు, చల్లగుల్ల నరసింహారావు, కొయ్యల అచ్యుతరావు, కెవి సత్యనారాయణ, కాసాని నాగ ప్రసాద్, ఎర్ర వసంతరావు ఉన్నారు.

## బలమున్న స్థానాల్లో పోటీకి సిద్ధం కావాలి



దమ్మపేట అక్టోబర్ 1 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ దమ్మపేట మండలంలో పార్టీ బలమున్న ఎంపీటీసీ గ్రామపంచాయతీ స్థానాల్లో పోటీ చేయాలని సిపిఎం జిల్లా నాయకులు కే పుల్లయ్య పిలుపునిచ్చారు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల తరపున ప్రశ్నించే సిపిఎం పార్టీ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలలో ఉండి ప్రజల తరపున ప్రశ్నించి పనిచేయాలని అన్నారు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలో కలిసొచ్చే రాజకీయ పార్టీలతో కలిసి పని చేద్దాం ఎవరో కలిసి రాని యెడల పార్టీ సొంతంగానే బలం ఉన్న ప్రాంతాల్లో పార్టీ అభ్యర్థుల్ని నిలబెట్టి గెలిపించాలని పార్టీ కార్యకర్తలను కోరారు..ఈ సమావేశంలో మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు, మండల సీనియర్ పార్టీ నాయకులు దొడ్డ లక్ష్మీ ్మనారాయణ, రావుల శోభన్ బాబు, మొరంపూడి కేశవరావు, ఆబోతు చెన్నకేశవులు, శ్రీనివాసరావు, , తంగెళ్ళమూడి రమేష్, పిల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ పామాయిల్ గెలల ధర రూ.19,400లు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

సెప్టెంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర స్వల్పంగా పెరిగింది.తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు ఆగస్టు నెలకు గాను టన్నుపామాయిల్ ధర రూ.19,400లు నిర్ణయిస్తూ బుధవారం ధరను ప్రకటించారు. గతనెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.19,107లు ఉండగా ప్రస్తుతంరూ.293లు పెరిగి రూ.19,400లుగా నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## , స్థానిక సంస్థలపై బిఆర్ఎస్ సన్నాహక సమావేశం

దమ్మపేట రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త :

శుక్రవారం నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరావు అధ్యక్షతన పార్కల గండి కొబ్బరి తోటలో నిర్వహించే సన్నాహక సమావేశంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా దొడ్డ రమేష్ కోరారు.

# కోటమైసమ్మ జాతరకు ట్రాఫిక్ మళ్లింపు

**నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా**

**రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి**

*కారేపల్లి : అక్టోబర్ 1 (ప్రభాతవార్త)*

దసరా సందర్బంగా ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయం వద్ద పెద్ద ఎత్తున జరిగే జాతర కు వెళ్ళే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి బుధవారం తెలిపారు. ఖమ్మం ఇల్లందు వెళ్లే సాదారణ ప్రజల వాహనాలు కారేపల్లి క్రాస్ రోడ్, గాంధీనగర్, సీతారాంపురం మీదుగా వెళ్ళాలని, ఇల్లందు ఖమ్మం వెళ్ళు ప్రయాణికులు లలితాపురం, గాంధీనగర్, కారేపల్లి క్రాస్, కామేపల్లి మీదుగా ఖమ్మం వెళ్లాలని సూచించారు. కారేపల్లి, ఇల్లందు నుంచి జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ పార్కింగ్ వద్ద లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లను పార్కింగ్ చేసుకోవాలన్నారు. గాడెపాడు, గాంధీనగర్, సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఆటోల పార్కింగ్ కోసం పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద పార్కింగ్ ను కేటాయించడం జరిగింది. ఉసిరికాయలపల్లి ప్రవేశద్వారం వద్ద ద్విచక్రవాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించబడిరదన్నారు. భక్తులు పార్కింగ్ ప్రాంతం నుంచి తిరుగు ప్రయాణంలో పోలంపల్లి(దుబ్బాతండా) మట్టి రోడ్డు మీదిగా ఇల్లందు చుట్టుప్రక్కల గ్రామాలకు, పోలంపల్లి మీదుగా భాగ్యనగర్ తండా, పేరుపల్లి, గుంపెళ్లగూడెం, మాదారం, గార్ల తదితర



గ్రామాలకు చేరుకోవచ్చాన్నారు. జాతరకు వచ్చు భక్తులు తమ వాహనాలను నిర్ధేశించి పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉంచాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ1000 జరిమాన విధించటం జరుగుతుందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకారించాలని కోరారు.

## ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు



*కారేపల్లి అక్టోబర్ 1 (ప్రభాతవార్త)*

మండల కేంద్రమైన కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు మంగళవారం సాయంకాలం నంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికారులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు మహిళ కార్యదర్శులు రంగురంగుల పూలు పేర్చిన బతుకమ్మలను తీసుకొచ్చి పాటలు పాడి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్‌కార్యదర్శుల సంఘ అధ్యక్షుడ ుగుగులోతునెహ్రూ( ఉసిరికాయలపల్లి) ప్రధాన కార్యదర్శి మూడు హరి( కొత్త తండా )ఉపాధ్యక్షులు మద్దెల వెంకటేష్( బజ్జ తండ)కోశాధికారి కొత్తపల్లి అనూష( గేట్కారేపల్లి)ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్ర అనిల్‌కుమార్( నానునగర్తండా)కొండపల్లిఅనిల్కుమార్( బాజుమల్లాయిగూడెం)కెరామకృష్ణ( చీమలపాడు)బినిరంజన్ ఉసిరికాయలపల్లి)వి విజయకుమార్( మాదారం)టి పవన్ కుమార్ (రావోజీ తండా)ఎన్ వినరసింహారావు( కమలాపురం)కే మోహన్( మంగళ్ తండా)బి వెంకటేష్( గుంపెలగూడెం) టీభార్గవి( సూర్య తండ)కృష్ణవేణి( అ ప్పాయి గూడెం)జి రమేష్( గిద్ద వారి గూడెం)జి నాగలక్ష్మి ు( పైల్ తండా)లోకేశ్వరి( కొమ్ముగూడెం)హెచ్ పార్వతి( ఎర్రబోడు)తదితరులు, పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ నుండి 70 కుటుంబా లు కాంగ్రెస్‌లో చేరిక



*కామేపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచాయి తి నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన 70 కుటుంబాలు జిల్లా నాయకులు తోట కూరి శివయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఇల్లం దు నియోజకరవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చే రారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి ఛైర్మన్ బానోత్ రాంబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కాగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నాయకులు రాయల గురవయ్య, దేవండ్ల వెంకన్న,ఉప్పతల నాగయ్య,చల్లా రవి,మల్లెంపాటి శ్రీనివాసరావు,కళ్ళపల్లి కోటయ్య,రాయల శ్రీనివాస్,రాయల కోటేశ్వ రావు తదితరులు ఉన్నట్లు తెలియజేశా రు.

## మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*కామేపల్లి,అక్టోబర్ 1 (ప్రభాతవార్త :*

కామేప ల్లి మండల కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద గురువారం ఉదయం 9 గంటలకు మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం ను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుం దని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతిని ధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకు లు, మహిళా నాయకులు జయంతి కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేయాల ని ఆయన కోరారు.

## షమీ పూజ నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):*

నేడు దసరా పండుగ సందర్భంగా షమీ పూజ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా సాయంత్రం షమీ పూజ నిర్వహిస్తారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో పూజ నిర్వాహణకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో దసరా పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు అంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకోనున్నారు. శరన్నవరాత్రి వేడుకలు నేటితో ముగియనున్నాయి. బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. పలు గ్రామాల్లో అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేడు పలు ఆలయాల్లో, వివిధ ప్రాంతాలలో షమీ పూజ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాల

*నడిగూడెం, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):*

బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నడిగూడెంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూసందర్భంగా స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.ఆరు గ్యారంటీలతో,420 హామీలతో ప్రజలను నట్టేట ముంచారని, అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను,మహిళలను, నిరుద్యోగులను,సబ్బండ వర్గాలను మోసం చేసింది అన్నారు.స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాలను,అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు.ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అంతా ఐక్యత రాగంతో పనిచేయాలన్నారు. యూరియా కొరతతో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలకు వివరిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో పల్లా నర్సిరెడ్డి, అనంతుల ఆంజనేయులు, బొనగిరి ఉపేందర్, గార్ల పాటి శ్రీనివాస్ రెడ్డి. మారుతీ ఉపేందర్. దేవబత్తిని సురేష్ ప్రసాద్. అనంతుల మహేష్. తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలతో పెరిగిన ప్రజాధరణ



*కారేపల్లి అక్టోబర్ 1 (ప్రభాతవార్త :*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాల అమలుతో ప్రభుత్వానికి ప్రజాధరణ పెరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం రాత్రి కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లో బతుకమ్మ సంబురాలలో పాల్గొన్నారు. అనంతరం కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలతో దేవాదాయశాఖ ఆధికారులతో జాతరపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కలసాకారం చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇండ్ల బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా జరుగుతుండటంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజాయోగ పన్నులైన రహదారులను బీటీ చేయటంపై ప్రత్యేక శ్రద్ద పెట్టినట్లు తెలిపారు. దసరాతో ప్రజల కుటుంబాలలో అనందాలు వెరవాలని ఆకాంక్షి ంచారు. ఈసందర్భంగా ఉసిరికాయలపల్లిలో బతుకమ్మ సంబురాలలో పాల్గన్ని మహిళలతో ఆడిపాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, గద్దం వెంకటేశ్వర్లు, గుగులోత్ భీముడు, బానోత్ రమేష్, రెడ్డిబోయిన జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలవద్ద అన్నదానాలు

*కారేపల్లి అక్టోబర్ 1 (ప్రభాతవార్త :*



నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కారేపల్లి మండలంలోని దుర్గా మాత మండపాల వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాలను కమిటీ సభ్యులు నిర్వహించారు. పేరుపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్, లింగం బంజార గ్రామాలలోని మండపాల వద్ద అన్నదానాలకు జరిగాయి. పేరుపల్లిలో జరిగిన అన్నదానాన్ని కారేపల్లి ఎస్సై సాయిన్ని నవిత, మాజీ వైస్‌ఎంపీపీ రాపూరి శ్రీనివాసరావు, మాజీ సంత వైచెర్మన్ మల్లెల నాగేశ్వరరావులు ప్రారంభించారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో జరిగిని అన్నదానాన్ని ఆత్మ కమిటీ మాజీ వైచెర్మన్ ముత్యాల సత్యనారాయణ, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి లు ప్రారంభించారు. అన్నదానానికి పెద్దఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో పెద్దలు పుట్ట నాగేశ్వరరావు, దామళ్ల రామారావు, బోళ్ల రమేష్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, సురభి నర్సింహారావు, చెన్నశెట్టి నాగయ్య, పుప్పకాయ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో స్థానిక ఫోటోగ్రాఫర్లకు అవకాశం ఇవ్వాలి

*కారేపల్లి అక్టోబర్ 1 (ప్రభాత వార్త :*



స్థానిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారం, పోలింగ్ ను వీడియో రికార్డింగ్ కోసం స్థానిక ఫోటో, వీడియో గ్రాఫర్లకు అవకాశం ఇవ్వాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య అధికారులను కోరారు. దీనికి సంబంధించి బుధవారం ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్‌లకు వినతిపత్రం అందజేశారు. గత 15 ఏండ్లుగా ప్రభుత్వ అధికారులు స్థానిక ఫోటో, వీడియో గ్రాఫర్లతోనే ఎలక్షన్ కు సంబంధించిన అన్నిరకాల రికార్డింగ్ చేయిస్తున్నారని వినతిలో తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండల వీడియో గ్రాఫర్ల సేవలను వినియోగించుకోని వారికి ఉపాధి మార్గం చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి వై.సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా ముత్తైదులకు సారె పంపిణీ



**కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**

దేవీ నవరాత్రుల సందర్భంగా బుధవారం కటిక నరసింహారావు మోనిక దంపతులు అమ్మవారిని నవరాత్రులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి నిత్యపూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవీ నవరాత్రుల్లో భాగంగా 9 మంది మహిళ ముత్తైదులను తన గృహమునకు పిలిపించి వారితో కుంకుమ పూజ, ప్రత్యేకమైన పూజా కార్యక్రమంలో పాల్గొని వారికి అన్నదానము, పట్టు వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షములు మీ కుటుంబమునకు, మీ పాప జోష్మిక దేవికి, కుమారుడు వేదాన్ శివ సాయి కుమార్ కు ఎల్లవేళలా దేవి కృపా కటాక్షాలు ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కాగిత రామారావు సత్యవతి దంపతులు పాల్గొన్నారు.

# పువ్వాడ నగర్ బి.ఆర్.ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



**రఘునాధపాలెం అక్టోబర్ 1 ప్రభాతవార్త:**


ఘునదపాలెంమండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగపల్లి నూతన్ ప్రసాద్ అద్వర్యం లో కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షులు దీప్లా నాయక్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ లో బుధవారం చేరారు. ఈ సందర్భంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం లో జరిగిన ఈ కార్యక్రమం లో 4వ వార్డ్ నెంబర్ నారాపోగు విజయ్, పదాల రాజు, శిరీష, వినోద్, జనార్దన్ తదితరులు బిఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు దీప్లా నాయక్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కలిసికట్టు గా కలిసి పనిచేయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ సిద్దిక్, జక్కం స్వాతి, కొమ్ము సుధాకర్, రఫీ,రాములు, రామకృష్ణ, శివ, నీల, ఇస్మాయిల్, సాధిక్ పాషా, గోపి, చిన్నప్ప, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్తంభాద్రి కొండపై విజయదశమి వేడుకలు

**- ఉత్సవాలకు ముస్తాబైన జమ్మి బండ పారువేట స్థలం**

**- నేడు రావణాసుర దహనం**

**ఖమ్మంకల్చరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**





ఆశ్వయుజ శుద్ధ దశమి గురువారం దసరా పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు జిల్లా ప్ర జలు సిద్ధమయ్యారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన దసరా ఉత్సవం ప్రత్యేకమైంది. ఈ ఉత్సవాలకు జిల్లాలో ఎంతో ప్రాముఖ్యం ఉంది. జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. దసరా రోజున సతీసమేతడైన స్తంభాద్రి నృసింహస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం చేసే శమీ పూజకు ఎంతో ప్రత్యేకత ఉంది. దసరా ఉత్సవాలకు హైందవ ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు. సత్తుపల్లి మణుగూరు. మధిర నగరాలతో పాటువాడవాడలా దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

**- శ్రీదుర్గాదేవిగా అమ్మవారి దర్శనం..**

శ్రీస్తంభాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం భక్తబృందం ఆధ్వర్యంలోజమ్మిబండ పారువేట స్థలంలో ప్రత్యేక వేదికపై నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు విజయదశమి పర్వదినాన మహిషాసురుమర్ధినిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ స్థలంలో శ్రీ స్తంభాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు గల ప్రత్యేక వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జమ్మిబండ విద్యుత్ దీపాలు. రంగులతో దేదీప మానంగా వెలుగొందుతుంది. జాతరను తలపించే విధంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఇక్కడి స్వామి, అమ్మవారిని దర్శించుకుని, శమీపూజ చేయనున్నారు. ఈ పండుగ నాడు జమ్మిబండ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడుతుంది. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు నేడు జమ్మిబండ వద్ద జరుగు దసరా ఉత్సవంలో పాల్గొననున్నారు.

**- స్తంభాద్రి ఆలయం ముస్తాబు..**

జిల్లాలో ఎంతో ప్రసిద్ధికెక్కిన నగరంలోని స్తంభాద్రి ఆలయం దసరా ఉత్సవాలకు సుందరంగా ముస్తాబయింది. క్రీ.శ 591లో వెల్మారెడ్డి రాజులు స్తంభాద్రి లక్ష్మీ నృసింహస్వామి ఆలయం నిర్మించ రు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతియేటా ఇక్కడ దసరా ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగ తున్నాయి. గుట్టపై వెలసిన లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఇక్కడ పండగ నాడు బారులు తీరుతారు. గుట్టపై వెలసిన స్వామి వారిని దర్శించుకోవటానికి వీలుకాని నేపథ్యంలో ప్ర త్యామ్నాయ వేదికగా జమ్మిబండను ఎంచుకున్నారు. స్వామి వారి పారువేట స్థలం జమ్మిబండను సందర్శిస్తే స్వామి వారిని దర్శించుకున్నట్లేనని భక్తులు భావిస్తారు. ప్రతియేటా దసరా రోజున జమ్మిబండను సందర్శించుకోవటానికి భక్తులు బారులుదీరుతారు. జమ్మిబండను పారువేట స్థలంగా పేర్కొని నిర్మించిన కల్యాణ మండపంలోని స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు. అలాగే ఇదే రోజు శమీపూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది.

**- నేడు రావణాసుర దహనం**

దసరా సందర్భంగా స్థానిక జమ్మిబండ వద్ద శ్రీరావణాసుర వధ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఉత్సవ సమితి అధ్యక్షులు వినోద్లహోటి బుధవారం నాడిక్కడ తెలిపారు. విజయదశమిరోజున నగరంలోని జమ్మిబండపై 45 అడుగుల రావణాసుర విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముఖ్య




# ఏఐపీకేఎంఎస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా కిషోర్, శ్రీనివాస్

**సత్తుపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి నీలం రామచంద్రయ్య భవనంలో మంగళవారం కల్లూరు డివిజన్ ప్రథమ మహాసభ సందర్భంగా డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా సారా కిషోర్, గంటా శ్రీనివాసరావు, వీరితో పాటు డివిజన్ ఉపాధ్యక్షులు గా కుంటా కృష్ణ, సహాయ కార్యదర్శి గా బైట సురేష్, కోశాధికారి గా గడ్డం వెంకన్న తో పాటు మరో 4 గురితో నూతన కమిటీ ఎన్ని కోవడం జరిగిందని ఏఐ పీకే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు సారా కిషోర్, గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ కార్మికులకు జీవన భృతి నెలకు 1000రూపాయలు ఇస్తామని హామీని ఇంతవరకు అమలు చేయలేదని, వ్యవసాయ కార్మికులకు సమగ్ర హ చట్టాన్ని అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి కూలీగా 600 రూపాయలు ఇవ్వాలని, జాబ్ కార్డులు వ్యవసాయ కార్మికులకు అందించాలని మహాసభలలో తీర్మానాలు చేయటం జరిగిందని వారు తెలియజేశారు.

# వివాహ వేడుక, పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**కల్లూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో దసరా నవరాత్రులను పురస్కరించుకొని నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం చెన్నూరు గ్రామంలో సిరిసాని రాము రాధమ్మ కుమార్తె వధువు చిరంజీవి లావణ్య శ్రీనివాసరావు కుమారుడు సురేష్ వివాహ వేడిక సందర్భంగా కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు ఎమ్మెల్యే రాగమయి. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, చెన్నూరు నాయకులు కె.వి.ఆర్, చెన్నూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా యూత్, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# స్థల ఎన్నికల్లో బిజేపి అత్యధిక స్థానాల్లో గెలుపొందాలి

*నేలకొండపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొంది సత్తా చాటాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు.బుధవారం కొత్త కొత్తూరు గ్రామం నందు నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో జడ్పిటిసి, 18 ఎంపీటీసీ స్థానాలలో బిజేపి పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఆయన ఆయన చెప్పారు. ఎన్నికల్లో బిజేపి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందని, అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని



ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బిజేపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిదులు వస్తున్న విషయాన్ని బిజేపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన, కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి గ్రామ స్థాయి లో బిజేపి శ్రేణులు ప్రజల కు వివరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, బిజేపి మండల ప్రధాన కార్యదర్శులు, మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, బిజేపి మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, కొండా హర్షవర్ధన్, అల్లి భూలక్ష్మీ ్ర, కందరబోయిన గోపీ, ఇస్లావత్ నాగేశ్వర రావు, గడ్డం వెంకటేశ్వర్లు, కాళంగి వెంకటేశ్వర్లు , రాపల్లి కొండలు, గురిజాల వీరబాబు, వెంకట్ , మన్నె రాధాకృష్ణ, మూడు రమేష్, కళ్యాణం నాగేశ్వరరావు, పోతనబోయిన శేషగిరి ,బాణోత్ శ్రీనివాసరావు, అల్లు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు,

# ఎన్నికల్లో కలిసొచ్చే పార్టీలతో సిపిఐ పొత్తుకు సిద్ధం

*'నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీ పోటీ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు సిపిఐ మండల కార్యవర్గ సమావేశం ఆపార్టీ నాయకుడు పాలపాటి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కర్నాటి భానుప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో సీపీఐ పార్టీ పొత్తుతో ముందుకు సాగాలని తద్వారా పార్టీ బలోపేతానికి బలమైన ప్రయత్నాలు చేయాలని ఆయన చెప్పారు. ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో సాధ్యమైన ఎక్కువ స్థానాలలో పోటీ చేసి పార్టీ యొక్క విస్తరణలో భాగంగా ప్రతిష్టాత్మకంగా కార్యాచరణ రూపొందించాలని ఆయన చెప్పారు.



గతంలో గెలిచిన స్థానంతో పాటు వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను పోటీకి నిలపాలని ఆయన చెప్పారు. జడ్పిటిసి స్థానం కైనా పోటీ చేయాలని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలతో సత్సంబంధాలు ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే వారిని ఎంపీటీసీ, సర్పంచ్, ఎన్నికల్లో వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన చెప్పారు. ఎన్నికలు సజువుగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీకి రావాల్సిన నిధులను విడుదల చేయించుకుంటేనే గ్రామాల అభివృద్ధి అవుతాయని ఆయన చెప్పారు. సిపిఐ పోటీ చేసే ఎంపిటిసి స్థానాలు భైరవునిపల్లి, నాచేపల్లి, మంగాపురంతండా, నేలకొండపల్లి మూడు స్థానాల్లో పోటీలో ఉంటుందని ఆయన చెప్పారు. సీపీఐ పార్టీ సర్పంచ్ స్థానాలైన భైరవునిపల్లి, అజయ్ తండా, సదాశివపురం, కొత్త కొత్తూరు, ముఠాపురం, మంగాపురం తండా, నేలకొండపల్లి స్థానాలలో పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మల్లెబోయిన ఉపేందర్, మాలోతు అయోధ్య, కార్యవర్గ సభ్యులు రాయల మాధవ్, కాశబోయిన అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలి

## ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త;*

పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.రవిబాబు వెల్లడించారు. బుధవారం కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం లో ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి



సమస్యలు రాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా కొత్తకొత్తూరు లోని ప్రవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెటిరియల్ డ్రిస్ట్రిబ్యూషన్ కేంద్రంను ఆయన పరిశీలించారు. పోలింగ్ బాక్స్ లు ఇతరత్రా మెటిరియల్ పంపిణీ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందుకు తగిన విధంగా సిబ్బందికి శిక్షణ ఇచ్చి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేసే వారి పట్ల చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. కోడ్ ను నిరక్ష ్యల్లి చేస్తే సహించేది లేదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో మహా అన్నదానం

*కూసుమంచి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో రామాలయం సెంటర్ నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద బుధవారం మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌడవరపు రమేష్, కొత్తూరి కిషోర్, చౌడవరపు కిరణ్ కుమార్ (బాజీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం ఎంతో పవిత్రమైనదని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింభించే బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని, పర్యావరణానికి మేలు చేసే పూలతో చేసే ఈ వేడుక ప్రకృతిని కాపాడే ప్రాముఖ్యతను తెలుపుతుందన్నారు. రాష్ట్ర ఆడబిడ్డల ఆరాధ్యదేవత అయిన గౌరి దేవిని పూలతో అలంకరించిన బతుకమ్మతో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాటలు పాడుతూ, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుందని, మన సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనంగా ఉందని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, బతుకమ్మను వెయ్యేళ్లుగా తెలంగాణలో జరుపుకుంటున్నారని ఇది తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా నిలిచిందన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ అని ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి, మహిళలు సమూహంగా పాటలు పాడుతూ ఆడిపాడడం ద్వారా ఐక్యతను,



పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రతిరోజూ అందరు కలిసి బతుకమ్మను ఆడుతూ పాటలు పాడి పండుగను ఆనందంగా జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంద వెంకటేష్, వీపూరి విజయ్, బుర్ర వెంకటేష్, మక్కపల్లి వినయ్, మధు, శ్రావణ్, విజయ్ పాల్ రెడ్డి, రామకృష్ణ, తంగెళ్ల నాగరాజు, సన్నీ, సాగర్, ప్రవీణ్ ఉన్నారు. అర్చకులు దేవులపల్లి శేషగిరి శర్మ, బేలిగిని ప్రదీప్ కుమార్, శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## దుర్గామాత కు ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం

*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



:దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మగూడెం గ్రామం నందు దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన అడపాల రామారావు(పీఆర్పీ), సుమతి దంపతులు అన్నదానం కార్యక్రమానికి రూ.25,016లు నగదును వితరణగా అందించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. అన్నదానం వితరణ చేసిన అడపాల రామారావు దంపతులు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మగూడెం మాజీ సర్పంచ్ వాసంశెట్టి జమునారాణి, గ్రామస్తులు వెంకటేశ్వర్లు, బ్రహ్మం, వేణు, శ్రీను, జయమ్మ, వసంత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా అమ్మవారు

*నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త*

శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా 10 వ రోజు బుధవారం నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయం, శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా అలంకరించారు, ఆలయ పూజారులు మొలుగుశ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులకు మహిషాసుర మర్దిని అవతార చరిత్రను భక్తులకు వివరించారు, ప్రతినిత్యం ఉదయం సాయంత్రం నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తులు అత్యధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజలు చేస్తున్నారు, ఆలయ కమిటీలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి స్తూ తీర్థ ప్రసాదాలను అందజేస్తు న్నారు, ఆయా కార్యక్రమాలలో ఆలయం కమిటీ చైర్మెన్ లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్ ,కే సూరిబాబు, కట్ట గణేష్ రెడ్డి, పాల్గొన్నారు

## నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త*

నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు, బుధవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం లో పార్టీ ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 35 శాసనసభ స్థానాలు పెరిగే అవకాశం ఉన్నందున,ప్రతి జిల్లాకు ఒక నూతన శాసనసభ స్థానం ఏర్పాటు అయ్యే సూచన కల్పిస్తున్నందున సూర్యాపేట జిల్లాకు సంబంధించి నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం కొంతకాలం మిర్యాలగూడ శాసనసభలో భాగంగా మరి కొంత కాలంగా హుజూర్నగర్ శాసనసభ పరిధిలో అంతర్భాగంగా ఉన్నందున ప్రత్యేక నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తే అందరికి అందుబాటులో ఉంటుందని, ప్రస్తుతం మున్సిపల్ కేంద్రంగా ఉన్నదని చుట్టూ కృష్ణా పరివాహ ప్రాంతంతో పాటు మూసి పరివాహక ప్రాంతం కూడా ఉన్నదని తెలంగాణలో ప్రఖ్యాతి గాంచిన జాన్ పహాడ్ దర్గా ఈ ప్రాంతంలో ఉన్నదని జాన్ పహాడ్ దగ్గరలోని దక్కన్ సిమెంట్స్ కు రైలు మార్గం సౌకర్య కూడా ప్రస్తుతానికి ఉన్నదని జడ్చర్ల భద్రాచలం నేషనల్ హైవే లో ఉన్న ఈ ప్రాంతం అసెంబ్లీగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని అన్నారు,

# పదవుల కన్నా.. పనులు శాశ్వతం

**వైద్యరంగం నుండి రాజకీయరంగం**

**భర్త ప్రోత్సాహంతో ముందుకు వెళ్తున్నఎమ్మెల్యే**

**తొలి మహిళా ఎమ్మెల్యేగా చరిత్ర**

**రెండేళ్లలో వెయ్యి కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి**

**ప్రభాతవార్తతో ఎమ్మెల్యే**

**సత్తుపల్లి, ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గం ఏర్పడి 75 సంవత్సరాలు కాలంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో పురుషులకే పరిమితం కాగా తొలిసారిగా సత్తుపల్లి ప్రజలు మహిళా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి పట్టం కట్టి చరిత్ర సృష్టించారు . ప్రభుత్వ వైద్యురాలుగా 15 ఏళ్లగా ప్రజలకు వైద్య సేవలు అందించి, రాజకీయ రంగ ప్రవేశం చేసి ఎమ్మెల్యేగా గెలిచిన తొలి మహిళ ఎమ్మెల్యేగా డాక్టర్ మట్టారాగమయి దయానందు వైద్యరంగం కన్నా దీటుగా రాజకీయంలో దూసుకెళ్తూ అన్ని వర్గాల ప్రజల నుండి మన్నలనుపొందుతున్నారు. పదవులు వస్తుంటాయి పోతుంటాయి చేసిన పనులు శాశ్వతంగా తరతరాలుగా నిలుస్తాయని ప్రముఖులు సర్దార్ స్వర్గీయమాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుటుంబీకులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లుఏలినఈనియోజకవర్గాపేరు ప్రతిష్టలు కి భంగం కలక్కుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తూ, భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రోత్సాహంతో సీనియర్ నాయకుల సలహాలతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాజకీయంగా ముందుకు దూసుకెళ్తూ, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఉరుకులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, తోపాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయటంలో చురుకైన పాత్ర పోషిస్తున్న తీరును ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గుర్తించి అదనంగా మరో పదవి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టారు.ఎమ్మెల్యేగా రెండేళ్ల పదవి కాలంలో 1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు ప్రభాతవార్తకు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కల్లూరు గూడెం గ్రామంలో 100 కోట్ల రూపాయలతో అధునాతన టెక్నాలజీతో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాలు, కల్లూరు మండలంచిన్న కోరుకొండ గ్రామంలో రూ 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం, పంచాయతీరాజ్ శాఖ నుంచి, సి ఆర్ ఆర్, ఎంఆర్ఆర్, నిధులు రూ 200 కోట్లతో, సీసీ రోడ్లు, తారు రోడ్లు, పంచాయతీ బిల్డింగులు, అంగన్వాడి భవనాలు, నిర్మాణాలు, మున్సిపాలిటీలో పలు వీధులలో డిఎంఎఫ్టి, టి యు ఎఫ్ ఐ డి సి, నిధులు ఐదు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లో,బీటీ రోడ్లు, స్టాంగ్ వాటర్ డ్రైన్స్, మినీ డ్రైన్స్, మున్సిపల్ కమిషనర్ కె నరసింహం నేతృత్వంలో నిర్మాణాలు చేపట్టారు. ఆర్ అండ్ బి శాఖ సే 100 కోట్ల రూపాయలతోనియోజకవర్గంలో పలు గ్రామాల్లో సీసీ, తారు రోడ్లు, 50 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖలో పలు చెరువులు పూడిక తీతలు, కాలువలు నిర్మాణాలు, ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల సబ్ ప్లాన్ నుండి 100కోట్లరూపాయలతో గ్రామాల్లో సిసి రోడ్లు,భిటీ రోడ్లు, నిర్మాణాలు, 50 కోట్ల రూపాయలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిది, కల్యాణ లక్ష్మి ్ర,షాదీ ముబారక్, నియోజకవర్గ వ్యాప్తంగా 150 కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, తదితర ఎన్నో



కమ్యూనిటీ హాల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



సింగరేణి నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్



ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సంక్షేమ అభివృద్ధి పథకాలు ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్నామని ఈ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలంతా దీవించాలని ఎమ్మెల్యేడాక్టర్ మట్ట రాగమయి దయ నందు కోరుతున్నారు.

**రూ200 కోట్ల సింగరేణి నిధులతో గ్రామాల అభివృద్ధి....**

ఎమ్మెల్యేగా డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, సింగరేణి సీఎం డి బలరాంనాయక్, లా సహాయ సహకారాలతో సింగరేణి ప్రభావిత గ్రామాల్లో రూ 200 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కిష్టారం,రేజర్ల, గ్రామాలను విస్మరించారని, ఎన్నికల సమయంలో ఈ గ్రామాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఆశీస్సులతో పై రెండు పంచాయతీల్లో అభివృద్ధి పనులు మంజూరు చేయించి పూర్తి చేయించగా మరికొన్ని పనులు నిర్మాణాలు జరుగుతున్నాయి. కిష్టారం ఎస్సీ బీసీ కాలనీలో సింగరేణి బాంబు బ్లాస్టింగ్లకు ఇల్లు దెబ్బతింటున్నాయని ఈ సమస్యను పరిష్కరించాలని ఎన్నికల సమయంలో ప్రజలు వారి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టిన తొలి సమస్య గా ఈ కిస్టారం సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా దీని తీవ్రతను గుర్తించినప్రభుత్వం దెబ్బతిన్న 150 ఇళ్లు గుర్తించి దశలవారీగా ఈ ఇళ్లను సింగరేణి యాజమాన్యం లబ్ధిదారులకు నిర్మిస్తుంది. సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు, కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎం.వి నరసింహారావు, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, ఎస్సీ సివిల్ రవికుమార్, ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు నరుకుల్లా అప్పారావు సమక్షంలో మొదటి దశకింద ఇప్పటికే 25 ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. మిగతా ఇల్లునిర్మాణ దశలో కొనసాగుతున్నాయి. కిస్తారం హైస్కూల్లో కమ్యూనిటీ ఆలు, అదనపు గదులు, పిల్లలకు భోజన గది, నిర్మాణాలు జరుగుతుండగా, అంబేద్కర్ నగర్ నుండి బీఈడీ కాలేజీ వరకు వరద నివారణకు సైడ్ నిర్మాణం పూర్తయింది. రేజర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి నిధులతో మంజూరైన 56 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, తారురోడ్లు, కమ్యూనిటీ హాల్స్, సైడ్ డ్రైన్స్, గో డాన్స్, చెరువులో పూడికతీత బతుకమ్మఘాటు, నిర్మాణాలు చేయటం జరిగింది. సింగరేణి ప్రభావిత ప్రాంతా లైన కిష్టారం, రేజర్ల, చెరుకుపల్లి, కొమ్ముగూడెం, చౌడవరం, చంద్రయ్య పాలెం, గౌరీగూడెం, తదితర గ్రామాల్లోరూ కోటి 40 లక్షలతో 800 సోలార్ లైట్లు ఏర్పాటు, కిష్టారం, రేజర్ల, కొత్తూరు, కొమ్ము గూడెం, తదితర గ్రామాల రైతాంగానికి నాలుగు కోట్ల రూపాయల విలువైన164వ్యవసాయపంప్ సెట్లు పంపిణీ, రేజర్ల ఎస్సీ బీసీ కాలనీ, కిష్టారం, జడ్పిహెచ్ఎస్ ఎన్టీఆర్ నగర్, కాకర్లపల్లి, విరాట్ నగర్, పివిఎన్ఆర్ కాలనీ,తదితర ప్రాంతాల్లో కోటి50 లక్షలతో త్రాగు నీటి కోసం 18 ఆరో ప్లాంట్లో ఏర్పాటు చేయటం జరిగింది. రేజర్ల, కొత్తూరు,లో రెండు కోట్ల 25 లక్షలతో కమ్యూనిటీ హాల్స్ పూర్తికాగా, కిష్టారంలో నిర్మాణాలు జరుగుతున్నాయి, కొమ్మేపల్లి పునరావాస కేంద్రంలో కోటి 20 లక్షలతో మసీదు,చర్చి, దేవాలయం, కమ్యూనిటీ హాల్స్, నిర్మాణాలు జరుగుతున్నాయి. జేవిఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి నరసింహారావు ల నేతృత్వంలో పర్యావరణ పరిరక్షణ కోసం 21 హెక్టార్లలో 60 వేల మొక్కలు ఓసీల్లో నాటడం జరిగింది. వైద్యరంగం కన్నా రాజకీయ రంగంలో అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వ్యక్తం చేశారు.